నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం మే 31.2024 www.navatelangana.com

స్ట్రాంగ్ రూములను ఎస్పీ తనిఖీ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

పాలమూరు యూనివర్సిటీ నందు ఈవీఎంలు భద్రపరచిన స్టాంగ్రూమ్ నన్ను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ తనిఖీ చేశారు. గురువారం కౌంటింగ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో అధికారులందరూ భద్రతపై చాలా నిఘా పెట్టాలని, ఎప్పటి కప్పుడు 24/7 మూడంచెల భద్రతా పెట్టాలని అలాగే సిసి కెమెరా అబ్జర్వేషన్ సక్రమంగా వుండేలా అధికారులకు ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు రమణా రెడ్డి, నర్సింలు నారాయణపేట డీఎస్ లు వున్నారు.



ఘనంగా ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- పెంట్లవెల్లి



పెంట్లవెల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి వంగ భాస్కర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు ఆవుట ఎర్ర శ్రీనివాసులు, మాజీ వార్డ్ మెంబర్స్ మూలే కుమార్ బాల రాజు రవి, నరేష్ యూత్ నాయకులు నారాయణ, శివశంకర్, మూలె రామకృష్ణ ,ఎండి లాల్, ఎండి అక్బర్, ఆవుట కుమార్ ,వేటూరి శివకుమార్, ఎండి ఫారూఖ్ ,కోట్ల మహేష్ కాంగ్రెస్ నాయకులు బాలయ్య, నేరేడు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా తైక్వాండో వేసవి శిక్షణా శిబిరం

- జూన్ 5వ తేదీ వరకు కొనసాగనున్న శిబిరం



నవతెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేందర్ బాబు ఆధ్వర్యంలో వేసవి తైక్వాండో శిక్షణ శిబిరం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ బాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది వేసవిలో తైక్వాండో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. వచ్చేనెల 5వ తేదీ వరకు వేసవి తైక్వాండో శిక్షణ శిబిరం కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో నాన్ చాక్, కర్రసాము, సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ అందజేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు వేసవి వరకు కాకుండా ప్రతిరోజు తైక్వాండో శిక్షణ తీసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందజేసి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లిన తీర్చిదిద్దుతామని అన్నారు. తైక్వాండో శిక్షణ కోసం ఆసక్తిగల విద్యార్థులు , యువత 9966480704 నెంబర్ ను ఆయన సూచించారు. కార్యక్రమంలో తైక్వాండో కోచ్ లు స్ఫూర్తి, వినయ్ ప్రసాద్, వర్షిని తదితరులు పాల్గొన్నారు.

ఎవరి ధీమా వారిదే ?

- అందరి చూపు ఫలితాలపైనే
- తీర్థయాత్రలు తిరుగుతున్న అభ్యర్థులు

నవతెలంగాణ- బాలానగర్

ఈ నెలలో జరిగిన పార్లమెంటు ఎన్నికలు అట్టహాసంగా ముగిశాయి .ఫలితాలు జూన్ 4వ తేదీన ఉండటంతో అందరి చపు ఫలితాలపైనే ఉంది. ఎవరికి వారే యమునా తీరే అంటూ తీర్థయాత్రలు విదేశాలకు వెళ్ళినారు. ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు ఎప్పుడు వస్తుంది నాలుగవ తేదీ అంటూ దినది దినదినం ఒక సంవత్సరంల గడుపుతున్నారు. మండల కేంద్రాలలో పార్టీ కార్యకర్తలు కూడా ఎవరు తిరగటం లేదు కనిపించడం లేదు ఎవరికి వారే యమునా తీరే అంటూ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఫలితాల కోసం వేచి చూస్తున్నారు.బీజేపీ నాయకులు కూడా ఫలితాలపైనే దృష్టిసాధించారు. బీఆర్ఎస్ నాయకులు కూడా ఫలితాలపైనే ఆశలు పెట్టుకుని ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు.

దినచర్యలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలి

- వన్ టౌన్ సీఐ ఎం. అప్పయ్య



నవతెలంగాణ- మహబూబ్ నగర్

మానసిక ఒత్తిడిని జయించాలంటే యోగా ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులు ఇప్పటి నుంచే దినచర్యలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని వన్ టౌన్ సీఐ ఎం.అప్పయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియా ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థులకు యోగా శిక్షణా శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ అప్పయ్య మాట్లాడుతూ 26 ఏళ్ల నుంచి జహంగీర్ పాషా ఖాద్రీ వేసవిలో ఉచిత కరాటే శిక్షణ ఇస్తుండడం అభినందనీయమని అన్నారు. కరాటే శిక్షణను వేసవి వరకు పరిమితం కాకుండా నిరంతరం ప్రాక్టీస్ చేయాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రతి రోజు కనీసం 10 నిమిషాలు యోగా చేయాలని సూచించారు. అనంతరం జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.బాల్‌రాజు మాట్లాడుతూ యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు.వేసవి ఉచిత కరాటే శిక్షణలో యోగా శిబిరం నిర్వహిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని కోరారు. అంతకుముందు సాగర్ విద్యార్థులకు యోగాసనాలు చేయించారు. అనంతరం సీఐ అప్పయ్యను జహంగీర్ పాషా ఖాద్రీ తదితరులు ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, కింగ్ షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య స్పాటన్ లక్ష్మణ్, డాక్టర్ మీర్ ముజమిర్ అలీ, డాక్టర్ మీర్ సికందర్‌అలీ, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మోసీన్, అక్బర్, కరాటే విద్యార్థులు నేహాఫాతిమా, అర్ష్ జమీల్, చాంద్ పాష, సాయి ప్రణీత్, తౌహిద్, నవీన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వాహనం ప్రారంభం

నవ తెలంగాణ- రాజాపూర్



మండలంలోని దొండ్లపల్లి గ్రామానికి చెందిన పండ్ల సత్య నారాయణ నూతనంగా కోను గోలు చేసిన కారును భారస పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి మొదటగా పూజ చేసి కొద్దీ దూరం డ్రైవ్ చేసి ప్రారంభించారు. అనంతరం నూతన కారును కొనుగోలు చేసిన పండ్ల సత్యనారాయణకి శుభాకాంక్షలు తెలిపారు.

భారత రాజ్యాంగం తీరుతెన్నులు పై సెమినార్

నవతెలంగాణ - నాగర్ కర్నూల్ రూరల్

స్థానిక జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్(శ్రీ లక్ష్మీనరసింహ) ఫంక్షన్ హాల్ లో బుద్ధ జయంతి సందర్భంగా రెండు రోజులపాటు సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఏఐఎం అధ్యక్షులు టి మద్దిలేటి తెలిపారు. ఈ మొదటిరోజు సమావేశంలో భారత రాజ్యాంగం తీరుతెన్నులు అనే అంశంపై పిఎస్ఎన్ మూర్తి (రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ -ఆధార్),సుబ్రహ్మణ్యం-ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసం మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా హక్కుల పరంగా, మానవీయ పరంగా గొప్ప తాత్వికతను కలిగి ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో టి, డాక్టర్ ఎస్ సిద్ధోజి రావు, డాక్టర్ పి మల్లికార్జున్, చెన్నయ్య గోవర్ధన్, భాస్కర్, వెంకటయ్య, క్రాంతి కుమార్, కురుమయ్య, ఆంజనేయులు, సురేష్ బాబు, శేఖర్, సాయిబాబు, చింత సత్తి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై నిఘా ఏదీ ?

- గుంటూరు నుండి పాలమూరు నకిలీ విత్తనాల సరఫరా ..?
- వ్యాపారులే రైతుల నుండి కొనుగోళ్లు
- చక్రం తిప్పుతున్న నకిలీ మాఫియా
- బస్సులు, కార్లు, రైళ్ల నుండి రవాణా
- తక్కువ ధర పేరుతో రైతుల లూటీ
- ఆందోళనలో అన్నదాతలు



(ఫైల్ ఫోటోలు)

నవతెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధికంగా సాగు చేసే పంటల్లో పత్తి ఒకటి. ఈ పంట వర్షాధారంగా సాగునీటి ద్వారా పండించే ఏకైక పంటగా జిల్లాలో సాగు చేస్తారు. వాణిజ్య పంటల్లో ఒకటైనా పత్తి పంట మంచిగా దిగుబడి వస్తే.. ఆశించిన స్థాయిలో ధరలు ఉంటాయని రైతులు తెలిపారు. రైతులు అధిక శాతం పత్తిపైనే దృష్టి సారిస్తారు. అయితే పత్తి విత్తనాలకు సబ్సిడీ లేకపోవడంతో నకిలీ విత్తనాలు 100 శాతం ప్రయివేటు దుఖానాల్లోనే అమ్ముతారు.ఇదే అదునుగా భావించిన కొందరు వ్యాపారులు నకిలీ విత్తనాలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో వరి,పత్తి పంటలను సమాన స్థాయిలో సాగు చేస్తారు. కావేరీ 144, కావేరీ 36, వేదసీడ్స్ , చంద్రగోల్డ్, జీఎంసీడ్స్, బవ్య ష్యూటర్ తధితర విత్తనాలను అధికంగా సాగు చేస్తారు.ఈ విత్తనాల ఖాళీ సంచుల్లో నకిలీ విత్తనాలు సైతం నింపి అమ్ముతున్నారు. ప్రతిఏటా ఉమ్మడి జిల్లాలో 8.50 లక్షల ఎకరాలలో పత్తి పంటను సాగు చేస్తారు.ఎకరాకు కేజీన్నర పత్తి విత్తనాలు అవసరముంటుంది. 750 గ్రాముల విత్తనాలు అవసరం ఉంటుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో లక్షా 80 వేలు, నాగర్‌కర్నూల్‌లో మూడు లక్షల 25 వేలు, వనపర్తిలో 75 వేలు, నారాయణపేటలో లక్షా 80 వేలు, గద్వాలలో రెండు లక్షల ప్యాకేట్లు అవసరం ఉంటుంది. కానీ మార్కెట్‌లో 70 శాతం మాత్రమే విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. ఖరీఫ్ పనులు సాగడం లేదు. అందుకే విత్తనాల కోసం రైతులు ఆసక్తి చూపడం లేదు. జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు వెయ్యి ప్యాకెట్లకు మించి అమ్మకం జరగడం లేదు. విత్తనాలు గుంటూరు, కర్నాటక, గుజరాత్‌ల నుంచి పాలమూరుకు అధికారుల కండ్లు కప్పి నకిలీ విత్తనాలు వస్తున్నాయని సమాచారం. మహబూబ్‌నగర్‌లో ఇప్పటికే రెండు నకిలీ విత్తనాల ముఠాను అరెస్టు చేసి రెండున్నర క్వింటాళ్ల విత్తనాలు స్వాదీనం చేసుకొని నిందితులను అరెస్టు చేశారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే 10 కేసులకు పైగా నమోదయ్యాయి. గద్వాల,భూత్పూర్, జడ్చర్ల, నాగర్‌కర్నూల్ కేంద్రంగా నకిలీ దందా నడుస్తోందని తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు నకిలీ విత్తనాలపై కన్నేసి నిందితులను అరెస్టు చేయాలని పలు రైతు సంఘం నాయకులు కోరారు.

రైతులను చైతన్యం చేస్తున్నాం

నకిలీ విత్తనాల కట్టడికి రైతులను చైతన్యం చేస్తున్నాం. ఇప్పటికే పంచాయితీలలో 350 సదస్సులను ఏర్పాటు చేసి నకిలీపై దృష్టి పెట్టాలని చెప్పాం. కొనుగోలు చేసిన విత్తనాలకు బిల్లులను తీసుకోవాలి.

వెంకటేశ్వర్లు,
జిల్లా వ్యవసాయ అధికారి మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ జిల్లాలోని కొందరు వ్యాపారులు కర్నాటక, గుంటూరు,గుజరాత్‌ల నుంచి రైతుల ద్వారానే తెప్పించు కుంటున్నారు. ప్రభుత్వ అధికారుల కన్ను గప్పేలా రైళ్లు,ఆర్టీసీ బస్సులు,కార్లలో రవాణా చేయించు కుంటున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా చిన్న బ్యాగుల్లో బట్టలో తీసుకొస్తున్నారు. అక్కడి నుండి తెచ్చిన విత్తనాలను ఇక్కడి బ్రాండ్ విత్తనాల కంటే తక్కువ ధరలకు అమ్మి సొమ్ముచేసుకుంటున్నారు. నకిలీ విత్తనా లను సాగు చేసిన రైతులు నిలువునా నష్టపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు విస్తృతంగా నిఘా బృందాలను పంపీ నకిలీ విత్తనాలను అరికట్టాలని పలు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

నకిలీ విత్తనాలను కట్టడి చేయాలి.

నాగర్‌కర్నూల్ జిల్లాలో పత్తి పంటను అధికంగా సాగు చేస్తారు.చౌకగా ఉన్నాయని నకిలీ పత్తి విత్తనాలను అమ్ముతున్నారు. రాష్ట్ర సరిహద్దుల దగ్గర నిఘా పెంచి నకిలీ ముఠాలను అరెస్టు చేయాలి. ముఖ్యంగా నకిలీ వ్యాపారస్తులు రైతులనే పక్క రాష్ట్రాలకు పంపి కొనుగోలు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. టోల్‌గేట్‌ల దగ్గర నిఘా పెంచి నకిలీ విత్తనాలను కట్టడి చేయాలి.

బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్

ఐక్య పోరాట సారథి సీఐటీయూ

- ఐక్య పోరాటాలే మార్గం సీఐటీయూ
- ఆవిర్భావ వేడుకల్లో నేతల ప్రసంగాలు



జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయం వద్ద..

నవతెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఐక్య పోరాట సారథి సీఐటీయూ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ అన్నారు. గురువారం దీవిటి డబుల్ బెడ్‌రూమ్ల దగ్గర ఘనంగా నిర్వహించారు. ముందుగా సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ మాట్లాడుతూ 1970లో పశ్చిం బెంగాల్ రాజధాని కలకత్తాలో మే 31నా సీఐటీయూఏర్పడిందన్నారు. నాటి నుండి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం ఇతర కార్మిక సంఘాలను ఐక్యం చేస్తూ ఐక్య పోరాటాలు చేయడంలో ముందన్నారు. సంఘం ఆవిర్భవించి నాలుగు సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా రైల్వే కార్మికుల సమ్మెను విజయవంతం చేసిందని తెలిపారు రానున్న కాలంలో మరిన్ని కార్మికుల హక్కుల సాధన కోసం సిఐటియు జెండా కింద ప్రతి ఒక్క కార్మికుడు పోరాటాలు నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో దీవిటి పల్లి గ్రామ మాజీ వార్డ్ మెంబర్ జి శ్రీనివాసులు యాదవ్, డబుల్ బెడ్ రూమ్ నివాసులు కొత్తగొల్ల రామాంజనేయులు డివైఎఫ్ఐ జిల్లా .కన్వీనర్ ప్రవీణ్ చారి, ఉపాధ్యక్షులు భాను ప్రసాద్, సీఐటీయూ నాయకులు, ఆటో ఖాదర్ ప్రసాద్, రుత్వికుమార్ సుప్రాజ, బిందు శ్రీ,. బోయ శ్రీనివాసులు, నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

జడ్చర్ల : కార్మిక, కర్షక,రైతు కూలీల, పేద వర్గాల కోసం సీఐటీయూ ఆవిర్భవించిందని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. గురువారం జడ్చర్ల,బాదేపల్లి, లో మున్సిపల్ కార్యాలయల ముందు, సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, బాదేపల్లి లో కేశవులు,,కావేరమ్మపేట లో జంగయ్య, ఎలక్ట్రీషన్ లు జెండా ఎగురవేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, మహబూబ్‌నగర్ , తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్, జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ ..1970లో సీఐటీయూ కలకత్తాలో. ఆనాటి నాయకులు, బీటీ రణదీరే,జ్యోతిబాసు, ,రామ్మూర్తి యూనియన్‌ను స్థాపించారని గుర్తు చేశారు. యూనియన్ యొక్క ఉద్దేశం ఐక్యత!, పోరాటము!!, అనే నినాదంతో ఏర్పడిందన్నారు.కార్యక్రమంలో పట్టణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కృష్ణ, కోశాధికారి విజయ్ కుమార్, నర్సింలు, అలివేలు, యాదమ్మ భీమమ్మ, సహదేవ్, మొగులమ్మ, స్వరూప,అంజమ్మ, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : కార్మికుల సమస్యలపై ఐక్య పోరాటామే మార్గమని సీఐటీయూ నేతలు అన్నారు. గురువారం సిఐటియు 54వ ఆవిర్భావ వేడుకలు జిల్లాలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.మహబూబ్నగర్లో మున్సిపల్ కార్యాలయం ముందు సీఐటీయూ జిల్లా కార్యాలయం ముందు భూత్పూర్ మండలంలోని గ్రామాల్లో, హన్వాడ, గండేడ్ ,జడ్చర్ల, అడ్డాకుల తదితర మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున ఆవిర్భావ వేడుకల్లో జెండా ఆవిష్కరించారు. మహబూబ్‌నగర్లో జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించరు.



జిల్లా కేంద్రంలో ...

54 సంవత్సరాల కాలంలో సీఐటీయూ సాధించిన అనేక విజయాలు ఉద్యమాలు పోరాటాలు పాలకవర్గాలపై పోరాడిన ఘట్టాలు తదితర విషయాలు నాయకులు వివరించారు. రౌండ్ టేబుల్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం తరఫున నికరంగా నిజాయి తీగా సీఐటీయూ చేసిన త్యాగాలు పోరాటాలు అనుభవాలను వివరించారు. రాబోయే కాలంలో ఐక్య పోరాటాల ద్వారానే పాలకవర్గాల మెడలు వంచగలుగుతామన్నారు.అనంతరం సిఐటియు జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న ఎగురవేశారు.మున్సిపల్ కార్యాలయం ముందు పట్టణ అధ్యక్షులు చిన్న కృష్ణ జండా ఆవిష్కరణను ఎర్ర నరసింహులు, విశ్వనాథం, ప్రభాకర్ చేశారు. సిఐటియు జిల్లా కార్యాలయం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో గోనెల రాములు,సీఐటీయూ జిల్లా కోశాధికారిచంద్రకాంత్, పడాల వెంకటయ్య, ఎర్ర వెంకటయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, టంకర కృష్ణయ్య దమ్మాయపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



దివిటీపల్లిలోని సీఐటీయూ జెండవిష్కరణ..



జడ్చర్లలోని సీఐటీయూ జెండవిష్కరణ..

సమ సమాజ స్థాపనే సీపీఐ(ఎం) లక్ష్యం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్



నవతెలంగాణ- జడ్చర్ల

సమ సమాజ స్థాపనే సీపీఐ(ఎం) లక్ష్యమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ ,మండల కార్యదర్శి పి జగన్ అన్నారు. జడ్చర్ల మండలంలోని సీపీఐ(ఎం) మండల స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనే సీపీఐ(ఎం) లక్ష్యమన్నారు. కష్ట జీవులు కార్మికులు, మధ్యతరగతి ప్రజలు యజమానుల దోపిడీ నుండి విముక్తి పొందినప్పుడే సమ సమాజ స్థాపన జరుగుతుందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు.జడ్చర్ల మండలంలోని వ్యవసాయ కూలీలను రైతులను కార్మికులను నిరుద్యోగ యువజనులను ఐకమత్యం చేయడానికే ఈతరగతులు పెట్టామన్నారు. అదేవిధంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పనిచేస్తుం దన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల కోసం ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని వారు అన్నారు.ఈ శిక్షణా తరగతుల కార్యక్ర మంలో మండల కమిటీ సభ్యులు ఎండి మున్నా జీ, లక్ష్మీదేవి, రాములమ్మ జయ రాములు ,సుందరమ్మ, రేణుక, యాదయ్య, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ,పి కర్ణాకర్ ,పీ కార్తీక్, పి శివకుమార్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఐదో రోజు ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతం

- డీఐఈఓ
- ప్రథమ, ద్వితీయ సం. పరీక్షలకు 278 మంది గైర్హాజరు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఐదో రోజు ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సం.సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో బుధవారం ప్రథమ, ద్వితీయసం.ఫిజిక్స్/ఎకనామిక్స్ సబ్జెక్టులకు గాను పరీక్ష నిర్వహించారు.21పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం మొత్తం 3195 మంది విద్యార్థులకుగాను 3023 మంది,.172 మంది విద్యార్థులు దయాజరయ్యారని వెల్లడించారు. హాజరైనవారిలో మొత్తం ప్రథమ సం. 2710 జనరల్, 313 ఒకేషనల్ విద్యార్థులు హాజరైనట్లు వారు తెలిపారు. రెండవ సంవత్సరం మొత్తం 1345 మంది విద్యార్థులకు గాను 1239 మంది హాజరు, 106 మంది విద్యార్థులు గయాజలయ్యారని తెలిపారు. హాజరైన వారిలో మొత్తం ద్వితీయ సం. 1135 జనరల్,104 ఒకేషనల్ విద్యార్థులు ఉన్నట్లు వెల్లడించారు.ఐదోరోజు డీఈసీ బృందం నంచర్ల, స్థానిక ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల కేంద్రాలను సందర్శించి రికార్డులను తనిఖీ చేసారు. కేంద్రాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సూచనలు చేసారు. ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకు పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు నిర్వహించారు. తొలిరోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేసారు. పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొనేలా తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌అమలు చేస్తూ, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు చేపట్టారు.ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం ఛీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీయస్, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుట్కాస్థావరంపై సీసీఎస్ పోలీసుల మెరుపు దాడి

నవతెలంగాణ-కందనూలు



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున గుట్కా స్థావరంపై సీసీఎస్ పోలీసులు దాడులు నిర్వహించారు. సీసీఎస్ సీఐ శంకర్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. గుట్క స్థావరం గురించి సమాచారం అందుకున్న సీసీఎస్ పోలీసులు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో అక్రమంగా నిలువ ఉంచిన గుట్కా ప్యాకెట్లను పెద్ద ఎత్తున స్వాధీనం చేసు కున్నారు. సంతోష్ అనే వ్యాపారి అక్రమంగా నిల్వ ఉంచిన గుట్కా ప్యాకెట్లను పాన్ మసాలా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.పట్టుబడిన గుట్కా ప్యాకెట్ల విలువ సుమారు 8 నుండి 10 లక్షల మధ్య ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గుట్కా విక్రయించిన కొనుగోలు చేసిన చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని సిసిఎస్ సిఐ శంకర్ తెలిపారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు.

డీలర్లు ప్రభుత్వ నిబంధనలను పాటించాలి : కలెక్టర్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

జిల్లాలో విత్తనాలు, ఎరువులకు కొరత లేదని ప్రతి డీలర్ ప్రభుత్వం నిబంధనలు పాటించాలని లేనిచో వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ డీలర్లను హెచ్చరించారు. గురువారం సాయంత్రం 7గంటలకు మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార కేంద్రంలోని గోదాములను ఫర్టిలైజర్ షాపులను, మన గ్రోమోర్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మిక సందర్శించి తనిఖీ చేశారు. రైతులకు పంపిణీ చేస్తున్న జీలుగ విత్తనాలు, ఎరువుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వానకాలం జిల్లాలో 4,59 లక్షల ఎకరాల్లో సాగు అవుతుందని వ్యవసాయాధికారులు అంచనా వేశారన్నారు. దీనిలో వరి 140082, పత్తి 273720 ఎకరాలు, మొక్కజొన్న 45237 ఎకరాల్లో సాగుకు ప్రణాళికలు తయారు చేశారన్నారు. ప్రణాళిక అంచనాల ప్రకారం విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.అలాగే ఎరువులు 25 వేల 484 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఆయన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోనిమన గ్రోమోర్ ఎరువుల విక్రయ కేంద్రంలో రిజిస్టర్‌నుపరిశీలించి, డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు.ఆయన వెంట జిల్లా వ్యవసాయధికారి ఎం చంద్రశేఖర్, కొల్లాపూర్ ఏడిఏ రవి, మండల వ్యవసాయ అధికారి శ్రీరామ్, ఏఈఓ లు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
శుక్రవారం | మే 31, 2024 | www.navatelangana.com

ఓట్ల లెక్కింపు విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్



నవతెలంగాణ - వనపర్తి

జూన్ 4న నాగర్‌కర్నూల్ మార్కెట్ యార్డులో జరిగే పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో విధులు కేటాయించిన ఉద్యోగులు తమ బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ తహసిల్దార్, ఉప తహశీల్దార్లను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ, సలహాలు, సూచనలు ఇచ్చారు. అప్పగించిన బాధ్యతలు నిబద్ధతతో పూర్తి చేయాలని అలస త్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు రమేష్ రెడ్డి, ఆర్.పాండు నాయక్, శ్రీనివాస్, మదన్ మోహన్, ఉప తహశీల్దార్లు, ఇతర సాంకేతిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్



నవతెలంగాణ - వనపర్తి

జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ అధికారులను సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు గురువారం అదనపు కలెక్టర్ యం.నగేష్ ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో ఆవిర్భావ దినోత్సవ వేడుకల సన్నద్ధత పై సమీక్ష నిర్వహించారు. అధికారులకు అప్పగించిన బాధ్యతలు నిబద్ధతతో పూర్తి చేయాలని ఏర్పాట్లలో ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని సూచించారు.

బోరు వేయించి తాగునీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ - వనపర్తి

వనపర్తి నియోజకవర్గంలో వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామ బీసీ కాలనీలో ఎంతో కాలంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బోరు వేయించి సమస్యను పరిష్కరించారు. స్థానిక తాగునీటి సమస్యను మండల అధ్యక్షులు రవి కిరణ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ గ్రామంలో రెండు బోర్లు వేయించారు. ఒక బోరును హైస్కూ ల్ వెనకాల, రెండవ బోరును పోచమ్మ గుడి వెనకాల వేయించారు. ఒక బోరులో రెండున్నర ఇంచులు నీరు, 2వ బోరులో 3 ఈంచుల నీరు వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో నీటి సమస్య తీరడంతో ఎమ్మెల్యేకు గ్రామ కాంగ్రెస్ కమిటీకి, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

పత్తి బిటీబి 3, రకం, నిషేధం

నవతెలంగాణ - ఆత్మకూరు

మండల పరిధిలోని ములమల్ల గ్రామంలో గురువారం రైతులకు విత్తనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి కే.మహేశ్వరి మాట్లాడుతూ విత్తన సంచులు లూజుగా ఉన్న విప్పిన, సంచులు కొనుగోలు చేయరాదని, అదేవిధంగా గడువు ముగిసిన విత్తనాలు కొనుగోలు చేయరాదని, పత్తిలో బీటీ-3 పిలువబడే పత్తి రకం విత్తనాలను భారత ప్రభుత్వ అనుమతి లేదని, కావున ఈ రకం పత్తి విత్తనాలను నిషేధించబడినదన్నారు. అలాగే ఇతర సంచులపై తేది చూసి కొనవలననే, మన రాష్ట్రంలో పండించుటకు అనుకూలంగా ఉన్నాయా.. లేదా.. గమనించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రావుల బాలమ్మకు ఘన నివాళులు

నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని వల్లభాపురం గ్రామానికి చెందిన మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు నారాయణ రెడ్డి తల్లి రావుల బాలమ్మ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాసులు వల్లభాపురం గ్రామానికి వెళ్లి రావుల బాలమ్మ మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వీరి వెంట మల్లేష్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ సర్వే నమోదు చేయాలి : సీడీపీఓ భారతి

నవతెలంగాణ - ఆత్మకూరు

పట్టణంలోని సీడీపీఓ కార్యాలయంలో గురువారం ఆత్మకూరు సెక్టార్ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల నిర్వహకులు, అంగన్వాడీ టీచర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఫ్యామిలీ సర్వే అన్ని కుటుంబాలను అంగన్వాడీ టీచర్లు వాళ్ల పరిధిలోని ఉన్న ఇండ్లకు సర్వే చేసి, ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా నెలవారి నివేదికలు, ఆహార నిల్వలు ఖర్చులు మొదలగు నివేదికలు తీసుకున్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం అమలు చేయాలి'



వనపర్తి : రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం అమలు చేసి చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఇందిర అధ్యక్షతన తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆశా వర్కర్లకు నేటికీ ఫిక్స్ వేతనం లేదని, ఫిక్స్ వేతనం కోసం ఉద్యమించాలన్నారు. ఆశ వర్కర్స్‌కు నష్టం కలిగించేలా, ఉద్యోగులను ఇబ్బంది పెట్టే సమస్యలు సృష్టించి ఆశ వర్కర్స్‌కు ఎగ్జామ్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం తగదన్నారు. ఎగ్జామ్ రాయగలిగినట్లు రాయండని ఆశా వర్కర్లపై అధికారులు ఒత్తిడి చేయడం సరైనది కాదని, చదువుతో సంబంధం లేకుండా కూడా కొంతమంది ఆశ వర్కర్లు ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ఒకవైపు పని భారంతో ఇబ్బంది పడుతుంటే రిటైర్మెంట్ అయ్యే వయసులో పరీక్ష పెడతా మనడం సరైన పద్ధతి కాదన్నారు. ఎగ్జాము పెట్టే ఆలోచనను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పల్స్ పోలియో, లెప్రసి తదితర పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయాలను మే 31న డీఎంహెచ్‌ఓకు వినతి పత్రం ఇవ్వాలని, జూన్ 1న పీహెచ్‌సీ లలో మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని, జూన్ 13న జిల్లా కలెక్టరే ట్ ముందు ధర్నా చేయాలని సంఘం పిలుపునిచ్చిందని తెలిపారు. ఈ కార్య క్రమాలను ఆశ వర్కర్స్ అందరూ కలిసికట్టుగా జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్య క్షులు ఏ.బుచ్చమ్మ జిల్లా కార్యదర్శి కే.సునీత, 15 పీహెచ్‌సీల నాయకులు బాలకిష్టమ్మ భాగ్యమ్మ పార్వతమ్మ, శ్యామల, జ్యోతి, సత్యమ్మ జులేఖ బీ.అలివేల పాల్గొన్నారు.

ఓడికే యాప్‌లో హెల్త్ సమాచారం అప్‌లోడ్ చేయాలి

నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులు, ఆరోగ్య సేవల వివరాలన్నింటినీ నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్సెస్ సెంటర్ ద్వారా పనిచేస్తున్న ఓడికే యాప్‌లో అప్‌లోడ్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్రమోహన్ వైద్యాధికారులు, ఆపరేటర్లను ఆదేశించారు. జిల్లాలోని వైద్యాధికారులు, డేటాఎంట్రీ ఆపరేటర్లతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్రమోహన్ ఆధ్వర్యంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సబ్ సెంటర్ స్థాయి నుంచి జిల్లా ఆస్పత్రి వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య సేవల వివరాలను ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ ద్వారా ఉత్పన్నమైన ఓడీకే యాప్ అసెస్మెంట్ టూల్‌లో అందిస్తున్న ఆరోగ్య సేవలు, ఉన్న సదుపాయాలు, డయాగ్నోస్టిక్స్, ఆస్పత్రిలో మౌలిక నిర్మాణం, అందుబాటులో ఉన్న పరికరాలు, మానిటరింగ్, సర్టిఫికేషన్, మానవ వనరుల జవాబుదారీతనం, నిర్వహణ, క్లినికల్ గవర్నెన్స్, మందుల గురించి ఓడీకే యాప్ లో అప్‌లోడ్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లే శ్రీనివాసులు, ప్రోగ్రాం అధికారులు మంజుల, పరిమళ పాల్గొన్నారు.

ఇండియా కూటమిదే అధికారం

- పదేళ్లలో వ్యవస్థలన్నీ నాశనం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- కార్పొరేటీకరణే బీజేపీ జపం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్
- ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్



నవతెలంగాణ - వనపర్తి

ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 26 పార్టీలతో కూడిన ఇండియా కూటమే విజయం సాధించి అధికారం చేపట్టబోతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను ప్రిన్సిపల్ పుట్ట ఆంజనేయులు అధ్యక్షతన స్థానిక ఎంవైఎస్ బ్యాంకెట్ హాల్లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జాన్‌వెస్లీ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంలో కుల మతాల చిచ్చుపెట్టి ఎన్నో అల్లర్లకు ఘర్షణలకు కేంద్ర బిందువు అయిందన్నారు. బడా కార్పొరేట్ శక్తులను ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి మోదీ దేశ ప్రజలపై ఎన్నడూ లేని భారాలను మోపారని ఆయన మండిపడ్డారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడానికి, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు పార్లమెంటులో చట్టాలనే మార్చేంత స్థాయికి ప్రధాని మోదీ దిగజారారని ఆగ్రహం వ్యక్తం చేశారు పార్లమెంటులో దేశంలోని బడుగు, బలహీన, కార్మిక వర్గ సమస్యలపై ప్రధాని ఏనాడు చర్చించలేదన్నారు. కేవలం దేశంలోని సంపన్నులకు మేలు చేసేందుకే వ్యవస్థలన్నీ ప్రైవేటుపరం చేసేందుకు మోదీ చేయని ప్రయత్నం లేదని విమర్శించారు. వ్యవసాయ రంగంలో ఉన్న చట్టాలను మారుస్తూ నూతన వ్యవసాయ చట్టాన్ని తీసుకొచ్చారని, దాన్ని నిరసిస్తూ దేశ రాజధాని ఢిల్లీ నలువైపులా రైతులంతా సంవత్సర కాలం పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అంటే మోదీ పాలన ఏ స్థాయికి దిగజారిందో అర్థం అవుతుందన్నారు. రైతులు చేపట్టిన నిరసనలను అణచివేసేందుకు మోదీ ప్రభుత్వం మిలటరీ, పోలీసు వ్యవస్థలను ప్రయోగించి 765 మంది రైతుల చావుకు కారణమయ్యారని దుయ్యబట్టారు. కార్మిక, శ్రామిక వర్గానికి నష్టం చేకూర్చేలా చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చారని గుర్తు చేశారు. కార్పొరేట్ శక్తులకు భూములను అప్పగించాలని కొన్ని రాష్ట్రాల్లో కులం మతం అడ్డు పెట్టుకొని ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ఘర్షణలకు కారకుడు అయ్యాడన్నారు. అలాంటి ఘటనే మణిపూర్లో జరిగితే పార్లమెంటులో చర్చించే దమ్ము పిఎం కు లేకపోయిందని విమర్శించారు. కులం మతం పేరుతో దేశ ప్రజల మధ్య విభేదాలు తీసుకొచ్చారన్నారు. ప్రతి వస్తువుపై జీఎస్టీ భారం మోపుతూ ప్రజలను ఆర్థికంగా నష్టాల్లోకి కూరుకుపోయేలా చేశారన్నారు. పార్లమెంటులో ప్రతి సంవత్సరం కనీసం 130 నుంచి 150 రోజులపాటు ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సమావేశాలను కేవలం 50 రోజులు కూడా నడపలేదని ఘాటుగా విమర్శించారు. కార్మిక రంగంలో సంఘటితంగా పోరాటాలు చేసే పరిస్థితి లేకుండా చేశారన్నారు. దేశ సంపదను కొందరి చేతుల్లోనే పొగయ్యేలా ఆర్థిక దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. వామపక్ష భావజాలం కలిగిన పార్టీలను కలుపుకొని సిపిఎం ఎన్నో ఉద్యమాలను చేపడుతోందన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని, రిజర్వేషన్లను తొలగిస్తామని, కార్పొరేటీకరణను వేగవంతం చేస్తామని ప్రకటించిన బీజేపీకి నిన్న జరిగిన లోక్ సభ ఎన్నికల్లో దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, ఇండియా కూటమి అభ్యర్థులను బలపరచాలన్నారు. ప్రధాని మోదీ పాలనలో దేశ ప్రజలంతా విసుగు చెందారన్నారు. దాని ఫలితంగానే ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా, మండల, గ్రామీణ శాఖలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేటీకరణే బీజేపీ జపం..

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్



పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం మందబలంతో కార్పొరేటీకరణ జపం చేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ అన్నారు. ప్రధాని మోదీ నిత్యం అంబానీ, ఆదానిలకు రాయితీలు ప్రకటించడంలో ముందున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో శ్రామిక కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేయించి వేలకోట్ల స్కాంకు తెర లేపారని విమర్శించారు. కొత్త రకమైన ఆర్థిక దోపిడీకి మోడీ ప్రభుత్వం పాల్పడిందన్నారు. దేశంలో నిత్యావసరాల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. నిరుద్యోగాన్ని పెంచి దేశ యువత శక్తిని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. శతకోటీశ్వర్లు 200 నుంచి వెయ్యికి పెరిగారని మండిపడ్డారు.

కనీస మౌలిక వసతుల కల్పన శూన్యం..

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశ ప్రజలకు కనీస మౌలిక వసతులను కల్పించడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ విమర్శించారు. దేశంలో పౌష్టికాహార లోపంతో ఆకలి చావులతో ప్రజలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యో గాలు ఇస్తామని, నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి ఒక్కటి అకౌం ట్‌లో రూ.15 లక్షలు వేస్తామని ప్రకటించిన మోడీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. బీజేపీ చేసిన పాపాలకు ప్రతిఫలమే రేపు వెలువడనున్న లోక్ సభ ఎన్నికల ఫలితాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) చేస్తున్న పోరాటాలకు ప్రజలంతా కలిసి రావాలని పిలుపుని చ్చారు.

గ్రూప్ -1 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నవ తెలంగాణ - వనపర్తి

జూన్ 9న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రూప్-1 పరీక్షల నిర్వహణ సన్నద్ధత పై అధికారులతో వెబ్ ఎక్స్ మీటింగ్ నిర్వహించారు. వనపర్తి జిల్లాలో 4843 మంది అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రాయనున్నా రని తెలిపారు. ఇందుకు 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ టీవీ కెమెరా లు పెట్టాలని సూచించారు. 144 సెక్షన్ అమలు, జిరాక్స్ కేంద్రాల మూసివేత పాటించే విధంగా చర్యలు తీసుకోవా లని సూచించారు. అభ్యర్థులు ఉదయం 10గంటల లోపు పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అనుమతించడం జరగదన్నారు. ఉదయం 9.30 గంటల నుండి బయోమెట్రిక్ హాజరు తీసుకోవడం జరుగు తుందని, అభ్యర్థులు ప్రతి ఒక్కరూ బయోమెట్రిక్ హాజరు నమోదు చేసుకోవాలని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు కాని విద్యార్థుల ఓయంఆర్ షీట్ పరిగణనలోకి తీసుకోబడ వని తెలియజేశారు. పరీక్ష రోజున పరీక్షా కేంద్రం ఎక్కడుం దో తెలియక హడావిడి పడకుండా అభ్యర్థులు ఒక రోజు ముందుగానే తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరిశీలిం చుకోవాలని తెలియజేశారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాన్ని చేరుకునే విధంగా ఉదయం 8 నుండి 9.30 వరకు ఆర్టీసీ బస్సులు రూట్ వారీగా నడపాలని ఆదేశిం చారు. అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తీసుకురావడానికి అనుమతి లేదని, సెల్ ఫోన్, గడియా రం, ఆభరణాలు, పరీక్ష ప్యాడ్, లూజ్ పేపర్లు, బ్యాగ్, లాగా ర్థం బుక్, చార్ట్ వంటి ఎలాంటి పరికరాలు పరీక్ష కేంద్రంలో అనుమతించబడదని తెలియజేశారు. అభ్యర్థులు బూట్లు కాకుండా చెప్పులు వేసుకొని రావాల్సి ఉంటుందని పకడ్బం దీగా చెక్ చేయడానికి పోలీస్ సిబ్బందితో పాటు ఇతర సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక రోజు ముందుగానే పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తాగు నీరు, ప్రథమ చికిత్స కిట్లు అన్ని పరీక్షా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రం వివరాలు లేదా విద్యార్థుల సందేహాలు, సమస్యలు పరిష్కరించేందుకు జూన్ 8, 9 తేదీల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హెల్ప్ డెస్క్ నెంబరు 08545-233525 కు ఫోన్ చేసి సమాచారం తీసుకోవచ్చని తెలిపారు. పోలీస్ నోడల్ అధికారి డిఎస్పీ కృష్ణ కిషోర్, రీజినల్ కోర్డినేటర్ కే. చంద్రశేఖర్, తహసిల్దార్ కిషన్ నాయక్ వెబ్ ఎక్స్ ద్వారా ఇతర జిల్లా అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- గుమ్మడం, యాపర్ల, కొప్పునూరు, చిన్నమారూరు, వెల్టూర్ గ్రామాల్లో విస్తృత పర్యటన



నవ తెలంగాణ - వనపర్తి

అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా ప్రభుత్వ బడుల్లో చేపట్టిన మరమ్మత్తు పనులు పాఠశాలల పునః ప్రారంభంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం పెబ్బేరు మండల పరిధిలో గుమ్మడం, యాపర్ల, చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు, చిన్న మారురు, వెల్టూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్ని వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని తెలిపారు. తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు సహా అన్ని పక్కాగా ఉండేలా మరమ్మతులకు చర్యలు తీసుకోవా లన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యాపర్ల గ్రామంలో రైతులతో మాట్లాడిన కలెక్టర్ ఎరువులు, విత్తనాల విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. యాపర్ల, కొప్పునూరు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్ని సందర్శించిన కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. గుడ్లు, పాలు తదితర సామాగ్రి నిల్వలను పరిశీలిం చారు. పంచాయతి రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, పెబ్బేరు తహసీల్దార్ లక్ష్మి చిన్నంబావి తహసీల్దార్ ఇక్బాల్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

కార్మికుల ఐక్య పోరాటాల రథసారథి : సీఐటీయూ



నవతెలంగాణ-అమరచింత

కార్మికుల ఐక్య పోరాటాల రథసారథి సీఐటీయూ యొక్క 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం అమరచింత మున్సిపాలిటీలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏ బుచ్చన్న సీఐటీయూ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎస్.రమేష్ మాట్లాడుతూ 1970 మే 30న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తా నగరంలో ఐక్య పోరాటం అనే నినాదంతో సీఐటీయూ ఆవిర్భవించిందన్నారు. కార్మిక హక్కుల కోసం పోరాటం చేస్తూ దేశంలో ముందంజలో నిలబడిందని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులపై దాడి చేస్తూ 44 కేంద్ర కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసింది అని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం గత 10ఏండ్ల పరిపాలనలో కార్మిక చట్టాలను కుదిస్తూ నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబి స్తున్న కార్మిక వ్యతిరేక చట్టాల వల్ల కార్మికులకు అన్యాయం జరిగిందని విచారం వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేసే భవన నిర్మాణ కార్మికులు, ట్రాన్స్‌ఫోర్ట్ హమాలీలతో పాటు, బీడీ చేనేత పవర్ లూమ్ కార్మికుల సంక్షేమం కోసం ఉన్న అనేక స్కీములు, బీమా పథకాలను రద్దు చేసిందని ఆరోపించారు. అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, ఉపాధి హామీ, నేషనల్ హెల్త్ మిషన్స్ సర్వ శిక్ష అభియాన్ రంగాలకు కేంద్ర బడ్జెట్ లో కోతలు విధించిందని తెలిపారు.

వివిధ ప్రభుత్వ రంగా లలో పనిచేసే కార్మికులను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం లేదని ఆయన ఆందోళన చెందారు. కార్మికుల హక్కుల రక్షణ కై అన్ని రంగాలలో పనిచేసే కార్మికులందరూ చైతన్యమై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎం.ప్రభా కర్, నాయకులు ప్రేమ్ కుమార్, హరికృష్ణ, సునీల్, కాకి శీను, రాజశేఖర్, చిన్న, రాము, శ్రీను పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

• కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నవతెలంగాణ-కందనూలు

జూన్ 9న జరగబోయే గ్రూప్-1 పరీక్షకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ జూన్ 9న జరగబోయే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 18 గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, 5,221 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు కావలసిన కనీస సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష జరగనుందన్నారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయం 9గంటల నుంచి అనుమతిస్తామని, అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తమ వెంట తీసుకురావద్దని, బూట్లను ధరించరాదని, పాదరక్షలు మాత్రమే ధరించాలన్నారు. పరీక్ష కేంద్రం చుట్టూ 144 సెక్షన్ విధించనున్నట్లు తెలిపారు.

మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి

• కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

నవతెలంగాణ-కందనూలు

పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేనాటికి పాఠశాలల్లో మౌలిక వసతులు సిద్ధం కావాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని శ్రీపురం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన మరమ్మతు పనులు, మౌలిక సదుపాయాలు వేగవంతంగా పూర్తి చేయడమే కాకుండ నాణ్యతతో కూడిన పనులు జరగాలన్నారు. తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు సహా చిన్న చిన్న మరమ్మతు పనులు పూర్తి చేయాలన్నారు. స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర్ల శెట్టి, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

తలకొండపల్లి మండలం కర్కస్ తాండాకు చెందిన కృష్ణా నాయక్ బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న కృష్ణా నాయక్ మృతదేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కృష్ణా నాయక్ మృతి ఎంతో బాధాకరమన్నారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట నాగర్‌కర్నూలు జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, నాయకులు ఉన్నారు.

బీసీ కుల గణన తక్షణమే చేయాలి

• బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బీసీ కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సీతారామారావుకు మెమోరాండం అందజేసిన బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్లు అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల సభలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు బీసీ కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలను నిర్వహిస్తామని ప్రకటించి ఆరు నెలలు పూర్తి కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించి కులగణన చేపట్టకుండా కాలయాపన చేస్తూ బీసీలను విస్మరించిందని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. లేనియెడల బీసీ సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్, ప్రధాన కార్యదర్శి మూలింటి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, సదుర్ల తిరుపతయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్ బీసీసేన నియోజకవర్గం అధ్యక్షులు కొత్త శ్రీను బీసీసేన నాయకులు గొడుగు నర్సిములు, కావాలి రాములు, సుధాకర్ శేఖర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



నవతెలంగాణ-వెల్దండ

మండల సమీపంలోని కోట్ర గేటు దగ్గర ఎస్ఎస్ఆర్ గార్డెన్‌లో 1988-89 సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదో తరగతి సి-సెక్షన్ విద్యార్థులు గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన ఉపాధ్యాయులు సుభాష్, సత్యనారాయణ, యాదగిరిలను శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో నరసింహ, రాఘవేందర్ గౌడ్, అనిల్ కుమార్, వెంకటయ్య, శ్రీనివాస్, దేవిలాల్, హాఫీజ్, శేఖ్ అహ్మద్, శ్రీనివాసులు, హనుమంత్ రెడ్డి, లక్ష్మణ్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్, ప్రసాద్, వెంకటేశ్వర్, చంద్రు నాయక్, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు సన్మానం



నవతెలంగాణ-వెల్దండ

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను గురువారం వెల్దండ బీఆర్ఎస్ మండల నాయకులు హైదరాబాద్‌లో ఆయనను కలసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాం రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, సీనియర్ నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ నిరంజన్, మాజీ సర్పంచ్ తిరుమల్ రావు, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, నర్సింహ్మా ముదిరాజ్, జంగయ్య, పులే అశోక్, జోగు రవి, జంగిలి ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

ముగింపు ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి



నవతెలంగాణ -కల్వకుర్తి

స్వర్ణ భారతి కళానిలయం 17వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలో నిర్వహించిన వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని సీకేఆర్ గార్డెన్‌లో మంగళవారం రాత్రి జరిగిన ముగింపు వార్షికోత్సవంలో ఎమ్మెల్యేతో పాటు పద్మశ్రీ అవార్డు గ్రహీత హోలియ దాసరి నారా కొండప్ప, ప్రముఖ కవి రంగా తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణ భారతి కళానిలయం ఆధ్వర్యంలో వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరం నిర్వహించి విద్యార్థులలో సృజనాత్మకత కల్పించడం మంచి పరిణామన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షాహిద్, మాజీ జడ్పీటీసీ బాలస్వామి గౌడ్, నిర్వాహకులు, డాన్స్ మాస్టర్ మోహన్ పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

• కలెక్టర్ పి.ఉదయ్ కుమార్
• జూన్ 3 నుంచి బడిబాట
• అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
• నాణ్యమైన గుణాత్మక విద్య ప్రతి విద్యార్థికి అందించడమే లక్ష్యం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

జూన్ 3 నుండి జూన్ 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించి, బడీడు పిల్లలను గుర్తించి బడిలో నమోదు చేయాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ సముదాయంలో జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు అమలు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతుల పనుల పురోగతి, పాఠశాల తెరిసేలోపు విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసి అందివ్వటం, బడిబాట కార్యక్రమం నిర్వహణ, సంబంధిత విషయాలపై పలు కలెక్టర్ పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని లక్ష్యంతో అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలల్లో ఉండాలన్నారు. వారికి విద్య అందాలనే దృఢ సంకల్పంతో అంకుటిత దీక్షతో విద్యాశాఖ పనిచేయాలన్నారు. పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, సరఫరా విధానాన్ని విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏకరూప దుస్తులు త్వరితగతిన మహిళా సంఘాల ద్వారా రోజుకు 5వేల ఏకరూప దుస్తులు సిద్ధమవుతున్నాయన్నారు. నిర్దేశిత గడువు తేదీలోగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తుల పనులు మండల వారీగా పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బడిబాట కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడానికి మూడు కేటగిరీలు వారీగా విద్యార్థిని విద్యార్థులను గుర్తించాలని, బడులు తెరిచే సమయానికి అంతా సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా అంగన్వాడీల నుండి ప్రాథమిక పాఠశాలలకు, ప్రాథమిక పాఠశాలల నుండి ఉన్నత పాఠశాలలకు విద్యార్థులు నమోదయ్యేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో ఎంఈఓలు హామీ సందర్శించి పూర్తయ్యేలా చర్యలు చేపట్టామని, ఈ విద్యా సంవత్సరం చేపట్టబోయే విధివిధానాలపై చర్చించి బడిబాట కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు సలహాలు అందించారు. విద్యా విధానాలను ప్రతి రోజు చేపట్టబోయే కార్యక్రమాలను వాట్సాప్ గ్రూప్‌లో పొందుపరచాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు

• కలెక్టర్ ఉదయ్ కుమార్
• వ్యవసాయ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందాల ఏర్పాట్లు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నాగర్‌కర్నూల్ జిల్లాలో వానాకాలం సాగు సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో నకిలీ విత్తన వ్యాపారంపై అధికారులు పటిష్ట నిఘా పెట్టాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులతో కూడిన టాస్క్‌ఫోర్స్ బృందాలను ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధ్యక్షతన వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ బృందాల అధికారులతో నకిలీ విత్తనాలు, ఎరువులపై తీసుకోవలసిన చర్యలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం సీజన్‌లో జిల్లాలో 4.59లక్షల ఎకరాల్లో రైతులు వివిధ పంటలు సాగుచేస్తారని, జిల్లాలో అత్యధికంగా 2,73,720 ఎకరాల్లో పత్తి సాగు, 1,40,082 ఎకరాల్లో వరి సాగు, 45,237 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 663 విత్తన విక్రయ కేంద్రాలు ఉన్నాయన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలను అరికట్టడానికి జిల్లాలో మండలానికి ఒక్కో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. పోలీసు, వ్యవసాయ శాఖ సంయుక్తాధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సభ్యులు జిల్లాలోని ప్రాంతాల్లో పర్యటించి సోదాలు నిర్వహించాలన్నారు. రోహిణి కార్తెలో రైతులు దుక్కులు దున్నడం వంటి పనులు చేస్తూ సాగుకు సిద్ధమవుతున్న తరుణంలో ఇదే అదునుగా భావించి విక్రయదారులు నకిలీ, నాసిరకం విత్తనాలు రైతులకు అంటగట్టే ప్రయత్నం చేస్తారని, దీంతో అధికారులు నకిలీలపై ప్రత్యేక నజర్ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వానాకాలంలో జిల్లాలో రైతులు పత్తి, మొక్కజొన్న, వరి పంటలను అధికంగా సాగు చేస్తుంటారు. ఇదే సమయంలో అనుమతి లేని విత్తనాలు, బీటీ-3 విత్తనాలు, నకిలీ విత్తనాలను వ్యాపారులు మార్కెటింగ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారన్నారు. నకిలీ విత్తనాలు వల్ల దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం పొంచి ఉందని, దీనిని అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ, పోలీసుశాఖ అధికారులు, సీడ్ సర్టిఫయింగ్ ధ్రువపత్రాలను అధికారులు ఎరువులు, విత్తనాల దుకాణాల్లో విత్తనాలు, పురుగు మందుల స్టాకు క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. రోజువారి విక్రయాలను తనిఖీ చేయాలన్నారు. దుకాణాలకు సంబంధించి లైసెన్సులు, విత్తనాల స్టాక్ జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. విత్తనాలు, ఫర్టిలైజర్ మందుల విక్రయానికి సంబంధించిన రశీదు పుస్తకాలను తనిఖీ చేస్తు గ్రామాల్లో ఏఈవోలు పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నకిలీల బారిన పడకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. లైసెన్సులు పొందిన డీలర్ల నుంచే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందు కొనుగోలు చేయాలని, డీలర్ల సంతకంతో కూడిన రశీదు తీసుకోవాలని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన తేదీ, విత్తనాల రకం, పరిమాణం, ధర, లాట్ నంబర్ తదితర వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయించుకుని సరిచూసుకోవాలన్నారు. రంగు రంగు ప్యాకెట్లను చూసి మోసపోవద్దని, కంపెనీ విశ్వసనీయత, విత్తనాల నాణ్యత, మొలక శాతం వివరాలను పరిశీలించుకోవాలని, విత్తనాలు కొనుగోలు చేసి సాగుచేసిన తదుపరి ఖాళీ విత్తనాల సంచులను పంట చేతికొచ్చే చివరిదశ వరకు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. సీజన్ ప్రారంభం అవుతుండడంతో కొందరు బిల్లులు లేకుండా తక్కువ ధరలకు విత్తనాలు అమ్ముతుంటారని, వారిపై వ్యవసాయ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే.సీతారామారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.చంద్రశేఖర్, డీఎస్పీ శ్రీనివాసులు, వ్యవసాయ పోలీస్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

• రెవెన్యూ అదనపు కలెక్టర్



నవతెలంగాణ-కందనూలు

జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కే.సీతారామారావు ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయంలోని వీసీ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సన్నద్ధతపై అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. వేడుకల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెలంగాణ అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల్ని నాగర్‌కర్నూల్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జూన్ 2 ఉదయం 9గంటలకు జాతీయ పతాకావిష్కరణ జరుగుతుందని, ఇట్టి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. జాతీయ పతాకావిష్కరణ కలెక్టర్ ఉదయ్‌కుమార్ చేయనున్నట్లు చెప్పారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, పతాకావిష్కరణ అనంతరం కలెక్టర్ సందేశంతో ముగుస్తుందన్నారు. కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, కార్యాలయాల సిబ్బంది హాజరు కావాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం ఉదయం 9గంటలలోపే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలన్నారు. మండల కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీల్లో జెండా ఆవిష్కరణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, సి-సెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్‌అలీ, అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మారిన చట్టాలపై జిల్లా పోలీసులకు శిక్షణ



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

భారతదేశంలో మారుతున్న చట్టాల, సెక్షన్ల మీద జిల్లా పోలీసులకు వారం రోజులపాటు శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. భారతదేశంలో ఉన్న చట్టాలను పేరు మార్చే దిశలో భాగంగా చట్టాలలో ఉన్న కొన్ని సెక్షన్లను తొలగించి, వాటి స్థానంలో మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్తవి అమలులోకి రానున్నాయి. దీనిలో భాగంగా ప్రతి జిల్లా నుంచి నలుగురు పోలీస్ ఆఫీసర్లు హైదరాబాదులో ఉన్న రాష్ట్ర పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో న్యూ క్రిమినల్ చట్టాలపై వారం రోజులపాటు శిక్షణ పొందనున్నారు. వారిలో అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వరరావు, ఎస్‌బీఎస్ఐ శ్రీనివాస్, ఎస్‌బీఎస్ఐ రమేష్, ఎలక్షన్ సెల్ ఎస్సై గురుస్వామి శిక్షణ పొందేవారిలో ఉన్నారు. శిక్షణ పొందిన ఆఫీసర్లు మారుతున్న చట్టాలలోని సెక్షన్ల మీద, జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ అందరికీ అవగాహన కలిగే విధంగా వారం రోజులపాటు ట్రైనింగ్ సెంటర్‌లో ట్రైనింగ్ పొందిన ఆఫీసర్లతోటి జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ అందరికీ దశలవారీగా క్లుప్తంగా శిక్షణ ఇస్తామని ఎస్పీ తెలిపారు. ఈ ట్రైనింగ్ మొత్తం అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వరం ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్నారు. అడిషనల్ ఎస్పీ చట్టాల మీద మంచి అవగాహన కలిగిన ఆఫీసర్ అనీ, అతని సమక్షంలో అందరూ మారుతున్న చట్టాల, సెక్షన్ల మీద మంచి పట్టు సాధించాలని ఎస్పీ కోరారు. ఈ ట్రైనింగ్‌లో అందరూ శిక్షణ తరగతులు మంచిగా విని తొలగించిన, చేర్చిన సెక్షన్ల గురించి నేర్చుకోవాలని జిల్లా పోలీస్ ఆఫీసర్లకు ఎస్పీ ఆదేశించారు. మారిన సెక్షన్‌లో ఐపీసీను భారతీయ న్యాయ సంహిత 2023గా, సీఆర్పీసీను భారతీయ సాగరి సురక్ష సంహితగా, ఐపీఈ భారతీయ సాక్ష ఆదినియం 2023గా మార్పు చేశారు. పై మార్పు చెందిన సెక్షన్లపై జిల్లాలో ఉన్న 600 మందికీ శిక్షణ ఇస్తామన్నారు.

పాలకవర్గాల చేతుల్లో దగాపడుతున్న కార్మికులు

• సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి
• సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలి
• యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఏపీ.మల్లయ్య



నవతెలంగాణ-తెలకపల్లి

పాలకవర్గాల చేతిలో కార్మికులు దగాపడుతున్నారని యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఏపీ.మల్లయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని యోగా భవనంలో సీఐటీయూ జిల్లాస్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ అనాదిగా కార్మికులను పాలకవర్గాలు దోచుకుంటున్నాయని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంలో విఫలమయ్యారని, కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని, పెరిగిన ధరలతో వస్తున్న వేతనాలతో సంబంధం లేకుండ పోయిందని, దిన దిన గండంగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గాలు వారి ప్రభుత్వ పనులు చేపించుకుంటుంది తప్ప వారి జీవన విధానంపై దృష్టి పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కూడా అమ లు చేయకపోవడం దుర్మార్గమన్నారు. సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు లక్షలాదిగా ఉన్నారని వాళ్లకు కనీసం మౌలిక సదుపాయాలు కూడా ప్రభుత్వాలు కల్పించకపోవ డం శోచనీయమన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికై సంఘటితంగా ఐక్య పోరాటాలు నిర్వహించడమే శరణ్యమన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.ఆంజనేయులు, ఆర్.శ్రీనివాస్, జిల్లా నాయకులు పర్వతాలు, ఈశ్వర్, మల్లేష్, రామయ్య, అశోక్, లక్ష్మణ్, విజయ్ గౌడ్, అలివేల, తదితరులు పాల్గొన్నారు.

టెన్షన్.. టెన్షన్..

• కౌంటింగ్‌కు మిగిలింది మరో మూడు రోజులే..
• ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ





నవతెలంగాణ- కల్వకుర్తి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ కొనసాగుతుంది. ఎన్నికల ఫలితాలకు మరో మూడు రోజులు మాత్రమే గడువు ఉండడంతో ఫలితాలపై అందరూ ఆసక్తి కనబరుస్తున్నారు. వచ్చేనెల రెండవ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓట్లు లెక్కించేందుకు అధికార యంత్రాంగం ప్రారంభించింది. ఈ ఎన్నికలలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు హోరా హోరిగా తలపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ ఎన్నికలు తొలి ఎన్నికలు కావడంతో కాంగ్రెస్ పార్టీ ఈ ఎమ్మెల్సీ ఎన్నికను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు సాగింది. బీఆర్ఎస్ పార్టీకి మెజార్టీ ఓట్లు ఉన్నప్పటికీ విజయంపై వారికి నమ్మకం లేకుండా పోయింది. ప్రతి పక్ష పార్టీకి చెందిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నేప థ్యంలోనే ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయంపై ధీమాతో ఉంది. మొత్తం 1439 ఓట్లకు గాను 1437 ఓట్లు పోల్ అయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మొత్తం 99.86 శాతం పోలింగ్ నమోదయింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం కొడంగల్ నియోజకవర్గంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డిలు ఎన్నికలలో పోటీపడి కోట్లాది రూపాయలు ఖర్చు చేసినట్లు అప్పట్లో ప్రచారం సాగింది. కాంగ్రెస్ అభ్యర్థి ఓటుకు 4లక్షలు, బీఆర్ఎస్ అభ్యర్థి ఓటుకు మూడు లక్షలు పంచినట్లు అప్పట్లో జోరుగా ప్రచారం సాగింది. ఈ నేపథ్యంలోనే విజయంపై ఇద్దరు నాయకులు ధీమాతో ముందుకు సాగుతున్నప్పటికీ లోలోన ఆందోళన చెందుతున్నట్లు ప్రచారం సాగుతుంది. మరో మూడు రోజులు వెయిట్ చేస్తే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఫలితాలు వస్తాయి..

అజిలపూర్ ఈతవనం దగ్ధం..



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో గురువారం ఈత వనం దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామ సమీపంలోని ఈతవనంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఈత చెట్లన్నీ కాలిపోయాయి. వ్యవసాయ పొలాలు చేసేందుకు సైతం గ్రామంలోని ఈతవనాలు అన్ని పూర్తిగా నేల మట్టం చేస్తున్నానని గ్రామస్తులు వాపోతున్నారు. ఈతవనం దగ్ధానికి కారణమైన వారిని శిక్షించాలని పలువురు గ్రామ గౌడ కులస్తులు కోరారు.

సగర కులస్తులను బీసీ-ఏ గ్రూపు లో చేర్చాలి

• జాతీయ బీసీ కమిషన్ మాజీ మెంబర్ తల్లోజు ఆచారి



నవతెలంగాణ-కల్వకుర్తి

ఆర్థికంగా సామాజికంగా వెనుకబడ్డ సగర కులస్తులను బీసీ-ఏ గ్రూప్ జాబితాలో చేర్చాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ మెంబర్ తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. సగర సంగం ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో గురువారం నిర్వహించిన మహా రుద్ర యాగంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం సగర కులస్తుల గురువైన భగీరథ మహర్షి ధ్యాన మందిరాన్ని నాగర్‌కర్నూలు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సగర సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు వివేకానంద, ముత్యాల హరికిషన్, ఆంజనేయులు, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు స్రవంతి, విజయలక్ష్మి, బుడ్డన్న పెద్దులు, సతీష్, మహేందర్, నరేంద్ర పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేయాలి

• కలెక్టర్ ఉదయ్‌కుమార్

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ నెల్లికొండ వ్యవసాయం మార్కెట్ యార్డ్‌లో జూన్ 4న జరగనున్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అల్లంపూర్, గద్వాల, వనపర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు కేంద్రాలను రిటర్నింగ్ అధికారి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్, వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌లు పరిశీలించారు. గురువారం స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ ఏర్పాట్లను ఆయన చూశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల అదనపు కలెక్టర్లు, అధికారులు ఉన్నారు.

పచ్చిరొట్ట, జీలుగ, జనుముల వాడకాన్ని పెంచండి..

• జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు

నవతెలంగాణ-వెల్దండ

రైతులు రసాయన ఎరువులను వదిలి భూమి సారాన్ని పెంచేందుకు పచ్చి రొట్ట, జిలుగా, జనుముల వాడకాన్ని పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. ప్రభుత్వ సబ్సిడీ ద్వారా అందజేస్తున్న జీలుగ, జనుము, పచ్చిరొట్ట విక్రయ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి సారాన్ని పెంచేందుకు , రసాయనిక ఎరువులను తగ్గించి సాంప్రదాయ పద్ధతుల్లో భూమి గుల్ల చేసి నత్రజని శాతాన్ని పెంచే దిశగా రైతులు ముందడుగు వేయాలన్నారు. ఆయన వెంట మండల ఎమ్మార్వో రవి, మండల వ్యవసాయ అధికారి మంజుల, నరేష్, ఏఈఓ గణేష్, సహకార కేంద్రం సీఈఓ శ్రీనివాసులు ఉన్నారు.

ప్రతిరైతు ఓటు నమోదు చేసుకోవాలి

• సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్

వెల్దండ : వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు సహకార సంఘంలో తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతులకు దగ్గరుండి ప్రాథమిక సహకార సంఘంలో సభ్యత్వం అందజేశారు. ఓటర్ నమోదు చేసుకున్న రైతులు వెంకటయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని పెద్దపాడు గ్రామంలో సవారమ్మ అవ్వ ఊర్ల దేవతల జాతర సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తిరుపతయ్య ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం తిరుపతయ్య మాట్లాడుతూ ఓటమి గెలుపును సమానంగా భావించి, గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో క్రీడా రంగంలో నైపుణ్యం సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు గౌరవ మర్యాదలు తీసుకుని రావాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పద్మ వేంకటేశ్వర రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఎల్లప్ప, డి.ఆర్, శ్రీధర్,నిర్వాహకులు తోట రాముడు, చింతరేవుల సురేష్, చిన్నపాడు ఆంజనేయులు, సంగాల రామకృష్ణ, పెదొడ్డి రామకృష్ణ, కొండ పల్లి ఈశ్వర్, శివరాజు, జమ్మిచేడు ఆనంద్, చింతకుంట గోవింద్, గంజి రాము తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ కార్యాలయం తనిఖీ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణ సమీపంలోని డీఆర్‌డీఏ కార్యాలయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో కొనసాగుతున్న స్కూల్ యూనిఫాం స్టిచింగ్‌ను చూశారు. అంతకుముందు పట్టణంలోని ఐదో వార్డులో గల కమ్యూనిటీ భవనంలోనూ పట్టణ మహిళా సంఘం సభ్యులు కుడుతున్న స్కూల్ యూనిఫాంలను పరిశీలించారు. ఆయా కేంద్రాలలో కొనసాగుతున్న యూనిఫామ్‌ల స్టిచ్చింగ్‌ను వేగవంతం చేయాలని సూచించారు. పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా యూనిఫాంలు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ రాజేశ్వరి, అడిషనల్ డీఆర్డీఏ అంజయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ వాహనాలను కండిషన్‌లో ఉంచాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవ తెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ గ్రౌండ్లో పోలీస్ వాహనాలను పరిశీలించి వాహనాల మెయింటెనెన్స్ గురించి అడిగి తెలుసుకొని వాహనాలు ప్రతిరోజు శుభ్రపరస్తు కండిషన్ లో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులకు వాహనాల ప్రాధాన్యత ఎంతో అవసరం ఉంటుందని పోలీస్ వాహనాలను ఎప్పుడు అందుబాటులో, కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు. వాహనాలకు ఏలాంటి రిపేరు ఉన్న వెంటనే చేయించాలని ఎంటిఓ శివ శంకర్ కు సూచించారు. ప్రతిరోజు వాహనాలను వాటర్ సర్వీసింగ్ చేస్తూ శుభ్రపరుస్తూ సమయానుకూలంగా ఆయిల్ సర్వీసింగ్ చేయించాలని, రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వ హించే పెట్రోలింగ్ వాహనాలను నిరంతరం తిరిగేలా చూడాలని వాటికి జీపీఎస్ కనెక్ట్ చేసి ప్రతిరోజు సమయానుకూలంగా పెట్రోలింగ్ నిర్వహి స్తున్నాయా లేవా అని చెక్ చేయాలని సూచించారు. పోలీస్ వాహన డ్రైవ ర్లకు వర్క్ షాప్ నిర్వహిస్తూ డ్రైవింగ్ పై సైన్ బోర్డ్స్ పై, వాటి మెకానిజం పై అవగాహన కల్పించాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు పాటించాలని, డ్యూటీ లో ఉన్న డ్రైవర్ నీట్ టర్నోట్ కలిగి ఉండాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లు నాగేంద్రుడు, రియాజ్ హుల్ హక్, ఆర్.ఎస్.ఐ శివ శంకర్, పోలీసు వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ వెంకటేశ్వర్లు



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజలు సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు కొనరాదని, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని, లాటరీ తగిలిందని, తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్ లు వచ్చాయని, తక్కువ రేట్ కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైన పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదు అని, మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, కానిస్టేబుల్స్ మల్లేష్, సృజన, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువులు అందించాలి

- అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీ. వెంకట్ రెడ్డి



నవ తెలంగాణ - ఊట్కూర్

రైతులకు ఖరీఫ్ సీజన్ లో విత్తనాలు, ఎరువులు తక్షణమే అందించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీ. వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఉట్కూరు మండల డిప్యూటీ తహసీల్దార్ , మండల వ్యవసాయ అధికారి గణేష్‌లకు ఏఐపీకే ఎస్ ఆధ్వర్యంలో రైతాంగానికి ఈ ఖరీఫ్ సీజన్లో అవసరమైన విత్తనాలు అందు బాటులో ఉంచాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏఐపీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జీ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రారంభ మవుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం రైతా గానికి అవసరమైన విత్తనాలు ఎరువులు 50శాతం సబ్సిడీతో అందించాలని, చిన్న, సన్న కారు, దళిత , గిరిజన రైతులకు ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు . వ్యవసాయ పెట్టుబడి ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోతుండడంతో.. వ్యవసా యన్ని నమ్ముకున్న రైతులు వ్యవసాయాన్ని చేసుకోలేక వదిలిపెట్టుకునే పరిస్థితి దాపరించిందన్నారు. మార్కెట్‌లలో నకిలీ విత్తనాలు అమ్మి నట్టేట ముంచుతున్నారని ఆరోపించారు. డీఏపీ కాంప్లెక్స్ ఎరు వులు అధిక ధరలకు విక్రయిస్తు న్నారన్నారు అదే రకంగా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకా రంగా రైతు భరోసా లో ఎకరానికి పదిహేను వేల రూపాయలు పెట్టుబడి సాయంగా తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 15 లోపూ రెండు లక్షల రూపాయల రుణ మాఫీని ఏకకాలంలో కుటుంబం యూనిట్‌గా కాకుండా రైతు యూనిట్‌గా తీసుకొని మాఫీ చేయా లన్నారు. ప్రకృతి వైపరీత్యాలు కారణంగా పంటలు నష్టపోయిన రైతాం గానికి నష్ట పరిహారం పొందాలంటే ప్రభుత్వమే పంటల బీమా పథకం ప్రీమియం చెల్లించి అమలు చేసి రైతాంగానికి పంట నష్టపరిహారం అందించాలన్నారు. దీనికి కార్యాచరణ ప్రారంభంలోని తీసుకోవాలన్నారు. రైతాంగ సమస్యలైన భూ సమస్యలు ధరణి లోపాలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్ బాబు, బీ. చంద్రములు, చిన్న బాలు సాగర్, ఇఫ్ట్ నాయకులు రామాం జనేయులు రైతులు పాల్గొన్నారు.

పద్మ అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

- జిల్లా క్రీడాల యువజన శాఖ అధికారి ఎస్. వెంకటేష్

నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లాలోని వివిధ కళా రంగాలలో ప్రతిభ కనబరిచిన మేధావులు కళాకారులు ప్రభుత్వం అందించే పద్మ అవార్డులకు జూన్ 5వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా క్రీడాల యువజన అధికారి ఎస్. వెంకటేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పద్మ అవార్డు కొరకు కళలు ఆటలు సంఘ సేవ విద్య వైజ్ఞానిక శాస్త్ర సాంకేతిక పరిశ్రమలు వ్యాపారము తదితర రంగాలలో విశిష్ట సేవలు అందించిన తమ సేవా కార్యక్రమాలను 800 పదాలకు మించకుండా రాసి అవసరమైన డాక్యుమెంట్లు హార్డ్ కాపీ లేదా పీడీఎఫ్ లో నాలుగు జతల కాపీలను మినీ స్టేడియంలో ఉన్న జిల్లా క్రీడాల ఆఫీసులో అందజేయాలని పేర్కొన్నారు. మిగతా వివరాల కోసం 94 90409900 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జీ.వెంకట్రామ రెడ్డి, బాల్‌రామ్
- ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



నవ తెలంగాణ - నారాయణపేట

సీఐటీయూ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తుందని, అందుకు కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జీ.వెంకట్రామ రెడ్డి, బాల్‌రాం కార్మికులకు పిలుపునిచ్చారు. సీఐటీయూ 54 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పునస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నాయకులు బీ.కాశీనాథ్ సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా సీఐటీయూ జిల్లా అధ్య క్షులు మాట్లాడుతూ 1970 సంవత్సరం లో ఐక్యత -పోరాటం నినాదం తో యూనియన్ ఏర్పాటు జరిగిందని, అనేక పోరాటాలు రూప కల్పన తో కార్మిక వర్గం విజయాలు సాధించిందని అన్నారు. ప్రభుత్వాలు విద్యా, వైద్యం ప్రయివేట్ చేయటం వలన కార్మిక వర్గం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కార్పొరేట్ శక్తులకు ఆ చట్టాలను నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ చేయటంతో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఫలితంగా రిజర్వేషన్ విధానాన్ని ప్రభుత్వం దెబ్బ తీస్తుందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించటం ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేసేందుకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు జెగిరాం హన్మ ంతు, కోశాధికారి సాయిలు , మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు అందజేయాలి : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పాఠశాలలు పున:ప్రారంభం నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల మండలం అనంతపురం గ్రామంలో మహిళా సంఘ సభ్యులు కుడుతున్న విద్యార్థుల ఏక రూప దుస్తుల కుట్టు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏక రూప దుస్తుల తయారీ ప్రక్రియ నిబంధనల ప్రకారం ఉండాలన్నారు. విద్యార్థుల సంఖ్య, ఇప్పటి వరకు తయారైన, తయారు కావాల్సిన వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్‌ల తయారీ విధానాన్ని, బట్ట నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల నుంచి తీసుకున్న కొలతల ప్రకారమే దుస్తులను కుట్టాలన్నారు . గతంలో విద్యాశాఖ ఆధ్వ ర్యం లో పలు ఏజెన్సీ నిర్వాహకులు యూనిఫామ్స్ కుట్టేవారని , ప్రస్తుతం మహిళా సంఘాల సభ్యులకు కుట్టే బాధ్యతలు అప్పగించడంతో వాళ్ల ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు . భవిష్యత్‌లో అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు కూడా ఏక రూప దుస్తులు కుట్టేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉందన్నారు. అన్ని వయసుల పిల్లలకు దుస్తులు కుట్టేందుకు వీలుగా భవిష్యత్‌లో అవసరమైన మహిళా సంఘ సభ్యులకు కుట్టు పనికి సంబంధించిన శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 52 స్టిచ్చింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి 725 మంది స్వయం సహాయక సంఘాల టైలర్ లు వస్త్రాలను నిర్విరామంగా కుడుతున్నారని, 27,823 మంది బాలికలు 26,073 మంది బాలురు మొత్తం 53,896 మంది గ్రామీణ విద్యార్థులకు వస్త్రాలను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఇట్టి దుస్తులను జూన్ 5వ తేదీ నాటికి సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే 40శాతం ఏకరూప దుస్తులు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నర్సింగరావు, ఏపీడీ నరసింహులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులు గుర్తింపు కార్డు పొందాలి

- లేబర్ అధికారి రాజ్ కుమార్



నవ తెలంగాణ - నారాయణపేట

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి యందు పేర్లు నమోదు చేసుకొని గుర్తింపు కార్డు పొందాలని నారాయణపేట జిల్లా లేబర్ అధికారి రాజ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కార్మిక శాఖ కార్యాలయం దగ్గరకు వచ్చిన భవన నిర్మాణ కార్మికులతో లేబర్ అధికారి మాట్లాడారు. సంక్షేమ మండల యందు గుర్తింపుకార్డు పొందినట్లయితే కార్మికుడు లేదా కార్మికురాలు కూతురు పెళ్లికి , కూతురు రెండు కాన్పుల వరకు రూ.30 వేల చొప్పున ఆర్థిక సాయం అందించబడుతుందని, గుర్తింపు కార్డు పొందిన కార్మికురాలు లేదా కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6 లక్షల 30 వేల రూపాయలు, సహజ మరణం పొందితే రూ. 1 లక్ష 30 వేలు సంక్షేమ మండల బోర్డు ద్వారా సహాయం అందించనున్నట్లు తెలిపారు. గుర్తుంపు కార్డు పొందినా ప్రతి భవన కార్మికులకు లేదా కార్మికుడికి హెల్త్ చెకప్ ద్వార 42 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేసి ఇవ్వబడునని అన్నారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం తగు వైద్యం అందించేందుకు సంబంధిత ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించటం జరుగుతుందని తెలిపారు. కార్మికుల పనిలో నైపుణ్యత పెంపొందిం చేందుకు స్టైపెండ్ తో కూడిన శిక్షణ తరగతులు నిర్వహించే శిక్షణ ధ్రువ పత్రం అందిస్తామని పేర్కొన్నారు. అరులైన భవన నిర్మాణ కార్మికు లందరూ గుర్తింపు కార్డు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, సీఐటీయూ మద్దూరు మండల నాయకులు హనుమంతు, కార్మికులు పాల్గొన్నారు.

నిబంధనలు గాలికి..

- ఇష్టారాజ్యంగా పెట్రోల్‌బంక్‌ల యాజమాన్యాలు
- ఇబ్బందుల్లో వినియోగదారులు



నవతెలంగాణ - ఉండవల్లి

పెట్రోల్ బంక్‌ల యజమానులు నిబంధనలు గాలికి వదిలేస్తున్నారని వినియోగదారులు పేర్కొంటున్నారు. దీనికి తోడు అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమంగా యజమానులు సొమ్ము చేసుకునేందుకు వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. అధికారులకు మామూలు ముట్టు చెప్తే చాలు... పలకరించే దాఖలాలు లేవన్న విమర్శలు లేకపోలేదు.

నాణ్యత ప్రమాణాలు కరువు..

అల్లంపూర్ చౌరస్తాలో పుట్టగొడుగుల్లా పెట్రోల్ బంక్‌లు వెలిశాయి. సంపాధనే ధ్యేయంగా పెట్రోల్ బంకులు యజమానులు కల్తీ చేస్తూ వాహన దారులను మోసగిస్తున్నారు. అల్లంపూర్ వెళ్లే పెట్రోల్ బంక్‌లు పెట్రోలు నాణ్యత లేదని పలుమార్లు అడిగిన యజమాన్యం పట్టించుకోక పోవడంతో నాణ్యత పై పరిశీలించాలని వినియో దారులు అధికారులను కోరుతున్నారు.

పేపర్ ఆయిల్ లేకపోవడం...

పెట్రోల్ బంకుల వద్ద నాణ్యత పరిశీలన కోసం పేపరు క్వాలిటీ లేకపోవడంతో యజమానులు పరిశీలించడం లేదనేది పలువురు పేర్కొంటున్నారు. పెట్రోల్ , డీజిల్ ధరలు బోర్డు నమూనా సక్రమంగా లేకపోవడంతో లైసెన్స్ దారులు లేకుండా పేరుకు మాత్రమే లైసెన్స్ పేరు పెట్టుకొని నడుపుకోవడం జరుగుతుంది. ప్రతి పెట్రోల్ బంక్‌ను సివిల్ సప్లై నుంచి అనుమతి పొందిన డీలర్ అమ్మకాలు చేపట్టాలి. పౌరసరఫరాల శాఖ నిబంధనలు ఉల్లంఘిస్తూ పెట్రోల్ బంకులు యజమానాల్లో ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారు. వినియోగదారులకు డీజిల్, పెట్రోల్ గ్రామాలకు తరలించి ఏజెంట్ల ద్వారా క్రయ విక్రయాలు జరుగుతున్నాయి. అధిక రేట్లకు అమ్ముకుంటూ గ్రామీణ ప్రాంతంలోనూ వాహనాలకు పెద్ద మొత్తంలో సరఫరా జరుగుతోంది. ఇప్పటికైనా అధికారులు పర్యవేక్షణ చేసి పెట్రోల్ బంకుల పై యాజమాన్యాల పెత్తనం, ఇబ్బందులను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

సౌకర్యాలు కరువు..

పెట్రోల్ బంకులలో సౌకర్యాలు లేక వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. మూత్రశాలలు , మరుగుదొడ్లు , నీటి సౌకర్యాలు తదితర వంటివి ఏర్పాటు చేయాల్సి ఉండగా యజమాన్యాలు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు లేకపోలేదు. పెట్రోల్, డీజిల్ కోసం గంటలతరబడి నిరీక్షించే పరిస్థితులు నెలకొన్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెట్రోల్, డీజిల్ బ్లాక్‌లో..

పెట్రోల్ , డీజిల్ గ్రామీణ ప్రాంతాల్లోని దుకాణదారులకు తరలించి బ్లాక్‌లలో విక్రయిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. అధిక రేట్లకు అమ్ముకొని గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నచిన్న దుకాణదారులు లీటర్ పై నలభై రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. పెట్రోల్ బంక్ యజమానులు షార్టేజ్ ఉన్నదని వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

కొలతల్లో మోసాలు..

పెట్రోల్.. డీజిల్ బంకులలో కొలతలలో మోసాలు కొనసాగిస్తూ. వినియోదారులను మోసగిస్తున్నారని, కొలతలు వేయడంలో యజ మాన్యాలు పట్టించుకోకపోవడంతో గత్యంతరం లేక వినియోదారులు నష్టాల్లో మునిగిపోతున్నారు. కొల తల్లో నాణ్యత ప్రమాణాల్లో ధర నియంత్రణలో. అధికారులు పట్టిక ఏర్పాటు చేయాల్సి ఉండగా. అవే మీ కనబడకుండా దాపరికంగా ఏర్పాటు చేసి నిర్వ హణ కొనసాగిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

అపరిశుభ్రంగా బంక్‌లు ..

పెట్రోల్ బంక్‌ల నిర్వహణలో యజమాన్యాలు లేకుండానే సిబ్బంది ద్వారా నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పరిసరాల అపరిశుభ్రంగా మారి చెత్త చెదారంతో పెట్రోల్ బంకుల ముందు ఈగలు దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో వర్షాలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బంకుల సమీపంలో తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. ప్రమాదాలు జరగకముందే ప్రభుత్వాధికారులు చర్యలు తీసుకోవాలని వినియోదారులు కోరుతున్నారు.

ఆధార్‌కార్డు అందించండి సారూ..



నవ తెలంగాణ - ఊట్కూర్

సంవత్సరాల తరబడి పింఛన్ మంజూరు కాక ఇబ్బందులు పడుతున్న తనను పట్టించుకునే వారే కరువైపోయారని, తన బాధ చెప్పుకోవాలన్నా తనకు మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో ఇప్పటివరకు ఆధార్ కార్డు మంజూరు కాలేదని మండల కేంద్రానికి చెందిన (ట ప్ప) ఖాదర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన దగ్గర ఓటర్ ఐడీ కార్డు ఉన్న ఆధార్‌కార్డు లేకపోవడంతో సంవత్సరాల తరబడి పింఛన్ మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. గ్రామంలో హోటల్ యజమానులు తనపై దయ ఉంచి ఉదయం, సాయంత్రం ఉగ్గరాణి. మిర్చి బజ్జి ఇవ్వడంతో కడుపు నింపుకుంటున్నట్లు పేర్కొంటున్నారు. శుభకార్యాలు ఎవరైనా తెలిసిన వారు భోజనం ఇస్తే తినే పరిస్థితి అయనకు దాపురించిందని చుట్టూ పక్కల వారు , గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఖా ద ర్ (ట ప్ప)ను ఆధారకార్డు మంజూరు కోసం స్థానిక ఆధార్ సెంటర్‌కు తీసుకువెళ్లినప్పటికీ ఆధార్ కార్డు రాదని , ఇంతవరకు ఆయ న ఆధార్ కార్డు కోసం దిగకపోవడంతో ఇక్కడ చేసేదేమీ లేక హైదరాబాద్‌కు ఆయన్ని తీసుకువెళ్లి ఆధార్ కార్డు దింపుకొని రావాలని ఆధార్ సెంటర్ నిర్వాహకులు సూచించినట్లు పేర్కొన్నారు. దీంతో స్థానికులు చేసేదేమీ లేక ఊరుకునే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు పేర్కొంటున్నారు. రాత్రి సమయంలో మెయిన్ బజార్‌లోని ఒక ప్రదేశంలో నిత్యం నిద్రపోయే పరిస్థితి నెలకొంది. పింఛన్ మంజూరు అయితే కొంతమేరకు కడుపునిండా అన్నం పెట్టే వారు ఎవరైనా ఒకరు ముందుకు రావచ్చని స్థానిక ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఖాదర్ (ట ప్ప) పై దయవుంచి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

కమిషనర్‌కు కాలనీవాసుల కృతజ్ఞతలు

నవ తెలంగాణ - నారాయణపేట



నవ తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించి తాగు నీటి కొరతను తీర్చిన మున్సిపల్ కమిషనర్ సునీతకు శ్రీనగర్ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని రోజులుగా 3వ వార్డు శ్రీనగర్ కాలనీ లో నీటి ఇబ్బంది పడుతున్న ప్రజల ఇబ్బందులపై ఆ వార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సునీతకు వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ కమిషనర్ సునీత వినతి పత్రం అందించడంతో వెంటనే స్పందించి నీటి ఎద్దడిని తీర్చినందుకు కమిషనర్ సునీతకు శ్రీనగర్ కాలనీ వార్డు ప్రజలు , మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ



గట్టు : మండలంలోని బల్గెర గ్రామానికి చెందిన పెద్ద కొమ్ముల తిమ్మయ్య (110) భౌతికంగా దూరమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గట్టు మండల సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు బాసు హనుమంతు నాయుడు గురు వారం పెద్ద కొమ్ముల తిమ్మయ్య నివాసానికి చేరు కొని ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న మాదిగ, ఎల్లందొడ్డి రాజు, పొగాకు ఈరన్న, దళిత బంధు రాజు, ఏలీయా, ఆదాము, నోహాను, యేసు, చెన్నయ్య, గంగిమాన్ దొడ్డి సంతోష, దావీదు పాల్గొన్నారు.

ధరూర్ : గద్వాల్ జిల్లా ధరూర్ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి చెందిన ముసన్న మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి అక్కడికి చేరుకొని పూలమాల వేసి బాధిత కుటుంబ సభ్యు లను ఓదార్చారు. ఆయన వెంబడి ధరూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజారెడ్డి, జాకీర్, ర్యాలంపాడు నరేందర్ రెడ్డి, దేవన్న, ధరూర్ మండల కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | మే 31, 2024 | www.navatelangana.com

రశీదు తప్పనిసరిగా తీసుకోవాలి

- వ్యవసాయ విస్తరణ అధి కారి భక్తవత్సలం



గట్టు : విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధి కారి భక్తవత్సలం రైతులకు సూచించారు. గురువారం మండలంలోని లింగాపురం గ్రామంలో విత్తన కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధి కారి మాట్లాడుతూ రైతులు ముఖ్యంగా లూజు విత్తనాలను కొనుగోలు చేయరాదని అన్నారు. అలాగే రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. విత్తన ప్యాకెట్, బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆలయ పాలకమండలి పదవీకాలం



నవతెలంగాణ- అలంపూరు

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయ పాలక మండలి పదవీకాలం గురువారంతో ముగిసినది. ఎలక్షన్ కోడ్ అమలులో ఉండడంతో నిబంధనలకు లోబడి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చిన్నకృష్ణయ్య మాట్లాడుతూ తమ పరిధిలో ఆల యాల అభివృద్ధికి కృషి చేస్తామని, గడచిన పదవీకాలం సంతృప్తి నిచ్చిందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ, పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని.. నిరాడంబరంగా నిర్వహించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిరాడంబరంగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. గురువారం ఐడీఓసీ లోని సమావేశపు మందిరంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు.. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిరాడంబరంగా నిర్వహించుకోవాలని సూచించారు.ప్రజాప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు లేకుండా తమ తమ కార్యాలయాల వద్ద నిర్వహించుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో ఉదయం 8:30 గంటల వరకు పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించుకుని, జిల్లా అధికారులు అందరూ ఉదయం 9:00 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను స్మరించుకోవడం, గౌరవించుకోవడం ముఖ్యమన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి చేయాలి ..



రైతులకు నష్టం జరగకుండా నాణ్యతమైన విత్తనాలు ఉత్పత్తి చేయాలని కలెక్టర్ బి.ఎం సంతోష్ విత్తన ఉత్పత్తిదారులను ఆదేశించారు. గురువారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో విత్తన ఉత్పత్తి దారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విత్తన ఉత్పత్తిదారులు రైతులకు మేలు జరిగేలా మంచి విత్తనాలు అందజేయలన్నారు. జిల్లాలో పంటలకు అవసరమైన అనుకూల వాతావరణం ఉన్నందున రైతులకు అహగాహన కల్పించి మేలు రకం విత్తనాలు అందజేయలన్నారు. నాసిరకం విత్తనాలు ఇవ్వరాదని పేర్కొన్నారు. పంపిణీ అనంతరం రైతులకు అహగాహన కల్పించాలన్నారు. ఎస్.ఓ.పీ ఉల్లంగిస్తే చట్టపరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో డిమాండ్‌కు అనుగుణంగా విత్తనాలు సరఫరా చేయాలని సూచించారు. రైతులు నష్టపోకుండా కంపెనీలు నాణ్యమైన విత్తనాలు అందజేయాలని, జిల్లా యంత్రాంగం కంపెనీలకు పూర్తి సహకారం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందనాయక్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకటలక్ష్మి, విత్తన ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాల కొరత సృష్టిస్తే చర్యలు తీసుకోవాలి..



ఎరువులు, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గురువారం ఐ డీ ఓ సీ లోని కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దుకాణంలో డీలర్లు తప్పనిసరిగా స్టాక్ బోర్డు, అమ్మకాల వివరాలు విధిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాక్ బోర్డ్ లో సూచించిన వివరాలకు అనుగుణంగా వారి దుకాణంలో స్టాకు ఉందో, లేదో తనిఖీ చేయాలన్నరు. విత్తన డీలర్లు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు అమ్మరాదని, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై నిఘా ఉంచాలని, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సూచించారు. నిబంధనలను పాటించని డీలర్లపై తక్షణ చర్యలు తీసుకున్నప్పుడే మిగతా డీలర్లు సక్రమంగా రైతులకు విత్తనాలు, ఎరువులు విక్రయిస్తారని అన్నారు. జూన్ 15 వరకు ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు రోజుకు నాలుగైదు దుకాణాలు తనిఖీ చేస్తూ రైతులకు సక్రమంగా విత్తనాలు అందేలా చూడాలన్నారు. విత్తనాలు, ఎరువుల కొరత ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే అవసరం మేరకు.. స్టాకు తెప్పించి, రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందునాయక్, మండలాల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో బిపి, షుగర్ స్క్రీనింగ్ క్యాంప్‌లు

- డీఎంహెచ్ఓ శశికళ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులంబ గద్వాల జిల్లా కొత్త డీఎంహెచ్ఓ ఆఫీస్‌లో బుధవారం ఎన్సీడీ సూపర్‌వైజర్లకు జిల్లాలో ప్రారంభమైన ఏఎన్ఎం స్క్రీనింగ్ అనగా 30 సంవత్సరముల పైబడిన వారందరికీ జిల్లాలో స్క్రీనింగ్ జరుగుతున్నందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎన్సిడీ సూపర్‌వైజర్లకు సమావేశం ఏర్పాటు చేసి సూచనలు సలహాలు అందించారు. స్క్రీనింగ్ క్యాంపులో ఆఫ్లైన్ రికార్డు మైంటైన్ చేయాలని స్క్రీనింగ్ నందు అన్ని విషయాలు అడిగి తెలుసుకుని ఇచ్చిన టార్గెట్ మాత్రమే పూర్తి చేసి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని తెలిపారు.. రోజు జిల్లాకు రిపోర్ట్ పంపాలని, మొదట ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ క్రియేట్ చేసిన తర్వాతనే స్క్రీనింగ్ నిర్వహించాలన్నారు ఇట్టి స్క్రీనింగ్ క్వాలిటీ గా చేయాలని అబ్బాకార్డు జనరేషన్ చేసి ఎన్సీడీ పోర్టల్‌లో లింక్ చేయాలని సూచించారు. అవసరమైనప్పటికీ వారం వారం రివ్యూ చేస్తానని తెలిపారు.. బీపీ, షుగర్ ఉన్న వారందరికీ కూడా పోర్టల్‌లో అబా కార్డ్స్ క్రియేట్ చేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశానికి డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సిద్ధప్ప, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జీ. రాజు, డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, డీడీఎం రామాంజనేయులు, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనే సీపీఐ(ఎం) ధ్యేయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సమాజంలో ఆర్థిక, సామాజిక దోపిడీని సమూలంగా నిర్మూలించి అసమానతలులేని సమసమాజ స్థాపనే సీపీఐ(ఎం) ధ్యేయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు. జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పెట్టుబడి దారి సమాజం, ఆర్థిక సామాజిక దోపిడీ రెండు కళ్లుగా చేసుకొని సమాజాన్ని నిరంతరం దోపిడీకు గురిచేస్తుందని అన్నారు. పెట్టుబడిదారులు , భూస్వాములు కార్మికులను పేదప్రజలను దోపిడీకి గురిచేసి వారి చెమటను ధారపోసి సృష్టించిన సంపదను దోచుకు తింటున్నారని అన్నారు. పెట్టుబడుదారి విధానం గుత్తా పెట్టుబడిదారీ విధానంగా మారి సమాజ నిర్మాణాన్ని ధ్వంసం చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి భూస్వామ్యవ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నదని అన్నారు. సమాజంలో బ్రాహ్మణ వాదాన్ని పెంపొందించి కులవ్యవస్థను ఇంకా సజీవంగా ఉంచాలని, దీని ద్వారా సమాజాన్ని విభజించి తమ రాజకీయ పబ్బం గడుపుక్కోవాలని చూస్తున్నారని అన్నారు. ఆర్థిక సామాజిక దోపిడీని నిర్మూలించని ఏ సమాజము ప్రగతి బాటన పట్టలేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పీడిత ప్రజలను దోపిడీ చేస్తున్న పెట్టుబడిదారుల కుట్రలను బయటపెడుతూ అణచివేయపడుతున్న పీడిత సమాజానికి అండగా ఉండాలంటే సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తలుగా సమగ్ర రాజకీయ అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజకీయ చైతన్యంతో ఆర్థిక , సామాజిక దోపిడీ నిర్మూలనలో జరిగే పోరాటాలలో ప్రజలను భాగస్వాములను చేయడంలో కీలకపాత్ర పోషించాలన్నారు. కులం, మతం, ప్రాంతం, లింగం, జాతుల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి ప్రజలను కార్మికులను ఐక్యం కాకుండా చేస్తున్న బూర్జువ రాజకీయాలను ప్రజలు విడమర్చి వారిని సంఘటితం చేయాలని అన్నారు. సమాజంలో పేరుకపోయిన ఈ జాడ్యాలను పోరాటల ద్వారా మాత్రమే నిర్మూలించగలమని అన్నారు. కొన్ని సామాజిక వర్గాలకు చట్టబద్ధ రాజ్యాంగ పదవులు అందించిన అంత మాత్రాన కుల వ్యవస్థ రూపు మాయబడదని ప్రతిఘటన పోరాటాల ద్వారానే కుల వ్యవస్థాపన జరుగుతుందని అన్నారు. ప్రభుత్వాలు అందించే వివిధ సంక్షేమ పథకాలు ఆర్థిక అసమానతలను రూపుమాపలేవని, సంఘటిత ఐక్య పోరాటాల ద్వారానే ఆర్థిక సమానతలు లేని సమాజాన్ని స్థాపించగలమని అన్నారు. మొదటిరోజు జీ. రాజు అధ్యక్షతన జరిగిన రాజ కీయ శిక్షణ తరగతుల్లో భాగంగా ఏ వెంకటస్వామి కులం మతం పార్టీ నిర్మాణం అనే అంశాలను బోధించారు. ఈ శిక్షణా తరగతులకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, వీ వీ నరసింహా , మద్దిలేటి, పరంజ్యోతి, ఉప్పేర్ నరసింహా, నర్మద , ఈదన్న , వివిధ మండలాల కార్యదర్శులు బీ. నరసింహా , ఆంజనేయులు, విజయ్ కుమార్, గంగన్నఅన్ని మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతరాలు లేని సమాజం కోసం పోరాడుదాం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అంతరాలులేని సమాజం కోసం నిరంతరం కార్మిక వర్గం కోసం పోరాడుదామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటస్వామి అన్నారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ లో సీఐ టీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970 మే నెలలో కలకత్తాలో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ)ఆవిర్భవించిందని అన్నారు. ఐక్యత పోరాటాలు నినాదా లుగా గత 54సంవత్సరాల నుంచి కార్మిక వర్గ ఐక్యత కోసం వారిని సంఘటితం చేసి పోరాటాలలో భాగస్వాములను చేసిందన్నారు. అసంఘటితరంగ కార్మికులను సంఘటి తపరిచి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసి అంతరాలు లేని సమాజం కోసం సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా సీఐటీయూ మాత్రమే కార్మిక వర్గం కోసం 26 చారిత్రాత్మక సమ్మెలను నిర్వహించిందని అన్నారు. కార్మికులను సంఘటితం కానీయకుండా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు , యాజమాన్యాలు ఎన్ని కుట్రలు చేసిన సీఐటీయూ వారిని ఐక్యత పరిచి పోరబాట నడిపిందని పేర్కొన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా చేసే పెట్టుబడిదారి సమాజానికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సమీకృతపరిచి వారికి వారి హక్కులను తెలియజేసి వారిలో చైతన్యాన్ని నింపి నిరంతరం పోరబాటలో వారిని నడిపించిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికు లను విచ్ఛిన్నం చేస్తూ కార్మిక హక్కులు, చట్టాలను కాలరాస్తూ వారిని కట్టు బానిసలుగా మధ్యయుగాల కాలం నాటికి తీసుకెళ్లే ప్రయ త్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో వృద్ధి మా త్రం పెరుగుతోందని, కానీ అది ధనవంతులను మరింత ధనవంతులుగా .. కార్మికులను మరింత పేదలుగా దిగజార్చే అభివృద్ధి జరుగుతుందని విమర్శించారు. పెట్టు బడిదారీ సమాజంలో సంపద కేంద్రీకృతం అవుతుందని , దీంతో కార్మికుల జీవన ప్రమాణాలు గణనీయంగా తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు కష్టపడి సృష్టించిన సంపదలో భాగస్వామ్యం దక్కడం లేదని సంపదలో వాటా, భాగస్వామ్యం దక్కేవరకు ఆదాయ సమానతలు తగ్గింతవరకు అంతరాలు లేని సమాజం కోసం కార్మిక వర్గం తరపున సిఐటియు పోరాటం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ రామకృష్ణ గజేంద్ర మజ్జిగ ఆంజనేయులు నరేష్ ఏళ్లప్ప చంద్రం విరేష్ కొత్తపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం..

- జిల్లా కార్యదర్శి వీ. వీ నరసింహ



గట్టు : సీఐటీయూ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై సీఐటీయూ నిరంతర పోరాటాలు చేస్తుందని సీఐటీయు జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ అన్నారు. సీఐటీయూ 54 వ ఆవిర్భవ దినోత్సవాన్ని పునస్కరించుకొని గట్టు బస్టాండ్ ఆవరణలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 1970 సంవత్సరం లో ఐక్యత - పోరాటం నినాదంతో యూ నియన్ ఏర్పాటు జరిగిందని, అనేక పోరాటాలు రూప కల్పన తో కార్మిక వర్గం విజయాలు సాధించిందని అన్నారు. ప్రభుత్వాలు విద్యా, వైద్యం ప్రైవేట్ చేయటంతో కార్మిక వర్గం ఆర్థికంగా ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కార్పరెట్ శక్తుల కొరకు ఆ చట్టాలను నిర్వీర్యం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ లను కేంద్ర ప్రభుత్వం ప్రయివేట్ చేయటం వలన నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఫలితంగా రిజర్వేషన్ విధానాన్ని ప్రభుత్వం దెబ్బతీస్తుందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డుకు కార్మికులు పోరాటాలు చేస్తు న్నారని, సంక్షేమ బోర్డు సాధనకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వామి లింగయ్య నరసింహ లక్ష్మన్న నర్సింలు చంద్రు పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

సీడ్‌పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఈదన్న



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సీడ్‌పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఈదన్న డిమాండ్ చేశారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం టీఎన్జీవో హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా నడిగడ్డ ప్రాంతంలో దాదాపు 25 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో బీటీ, నాన్ బీటీ సంబంధించిన సీడ్ పత్తి రైతులు దాదాపు 40000 వేలమంది దాకా సాగు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు వారి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 2015-16 సంవత్సరంలో దాదాపు 57,000 ఎకరాలలో పత్తి పంట వైరస్ సోకి దెబ్బతిన్నదని , దీంతో జిల్లాలోని రైతాంగం లక్షల్లో పెట్టుబడులు పెట్టి పెద్ద ఎత్తున నష్టపోయారని , దీనిపై తెలంగాణ రైతు సంఘంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించి ఇంద్ర పార్క్ దగ్గర ధర్నా నిర్వహించిన సందర్భంలో ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం ఇవ్వడానికి ఒక కమిటీ వేసిందని. దీంతో పాటు 2017 2019 తోపాటు 2023 సంవత్సరంలో కూడా ఎర్ర తెగులోనే వైరస్ షో కి పంట నష్టపోవడం జరిగిందని , దీనిపై అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా న్యాయం చేస్తామని చెప్పి ఇప్పటివరకు పరిష్కారం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఈ ప్రాంతంలో లోని ఆర్గనైజర్స్, కంపెనీలపై ఆధార పడాల్సి వస్తుందని,వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా ఇప్పటికైనా అధికార యంత్రాంగం ప్రభుత్వం స్పందించి సీడ్ పత్తి రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కంపెనీలు, రైతంగంతో నేరుగా అగ్రిమెంట్ చేసుకోవాలని, చేసుకున్న తర్వాత ఒక కాపీ రైతులకు ఇవ్వాలని, అలాగే పెట్టుబడులు పెరుగుతుండటంతో ప్యాకెట్టు ధర రూ.700 నిర్ణయించి ఇవ్వాలన్నారు. ఎకరాకు రైతుకు పెట్టుబడి సాయం కింద రెండు లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం అతివృష్టి.. అనావృష్టితో పంటలు దెబ్బతిన్న సందర్భంగా మొత్తం ఖర్చు రైతు భరిస్తున్నాడని, పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, జిన్నింగ్ అయిన వెంటనే 50 రోజుల లోపు రైతులకు డబ్బులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు సింగరాజు , మద్దిలేటి, జంగిటి నరసింహులు , ఆంజనేయులు , వీ.వీ నరసింహ , మల్లేష్ , శివన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా సీఐటీయూ

- సీఐటీయూ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు



నవతెలంగాణ - ఉండవల్లి

దేశంలోనే అన్ని కార్మిక వర్గాలకు సీఐటీయూ అండగా నిలుస్తుందని మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జెండావిష్కరణ కార్యక్రమంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి సీఐటీయూ ఏర్పడిందని , నాటి నుంచి ఇప్పటివరకు ఎన్నో పోరాటాల ఫలితంగా కార్మిక చట్టాలను కాపాడుకుంటూ ముందుకు పోతుందని అన్నారు. అనేక పోరాటాలు ఫలితంగా కార్మికులకు న్యాయం జరిగిందని ప్రభుత్వాలు ఏర్పడి చట్టాలను ఉల్లంఘిస్తుండటంతో కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల రక్షణ కోసం సీఐటీయూ యూనియన్‌గా ఏర్పడి తమ హక్కులు కాపాడుకునేందుకు మరో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు శ్రీనివాసులు , వెంకటస్వామి, ఈశ్వరయ్య , మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

టోల్ ప్లాస్ వద్ద జెండావిష్కరణ..

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా టోల్ ప్లాస్ దగ్గర కార్మిక వర్గం ఏకమై జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోరాడుతున్న హక్కుల కోసం యజమానాలు తమ హక్కులను కాలరాస్తున్నారని వారిమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్మిక వర్గం నాయకులు రెమాండ్ పీటర్. వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ , శీను , స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- ప్రొఫెసర్ ఖాసీం



గట్టు : అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రొఫెసర్ ఖాసీం కోరారు. గట్టు మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఖాసీం హాజరై మాట్లాడుతూ గట్టులో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ విజయవంతం కావడానికి గట్టు ప్రజలంతా ఐక్యమత్యంతో సాధించిన ఘనత అని, సహకరించిన అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎప్పటికీ మేము రుణపడి ఉంటామన్నారు. మారుమూల గట్టు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పడం శుభపరిణామం అన్నారు. అలాగే చదువుతూనే పేదరికాన్ని నిర్మూలించవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలు, ఆలోచన విధానం ప్రకారంగా నడుచుకొనేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అప్పుడే మహనీయుడికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకొంటూ,ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదువుకోవాలని అన్నారు. గట్టు మండలం అక్షరాస్యతలో ముందంజలో ఉండాలంటే ప్రతి ఒక్క రూ చదువుకోవాలని అన్నారు. చదువుతోనే పేదల బతుకులు వారి జీవితాలు మారుతాయన్నారు. అంబేద్కర్ ఆలోచనలతో ముందుకు నడవాలని.. అప్పుడే అంబేద్కర్ ఆలో చనలు ముందుకు సాగుతాయని అన్నారు. అంబే ద్కర్ ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలన్నారు. అలాగే గ్రామాల్లో వెనక పడడానికి కారణం చదువులేక పోవడమే కారణమని ప్రతి ఒక్కరూ చదువుతూనే విజయాన్ని సాధించవచ్చన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని మంచి చదువులు చదివించి వాళ్ళని ఉత్తీర్ణులు చేయాలన్నదే అంబేద్కర్ ఆశయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు మండల ప్రజలు గోపాల్ , మహేష్ ,నరసింహ , రాముడు, భాస్కర్, తప్పెట్లామోర్స్ శీను, యేసు రాజ్, మోజెస్, సునందు, ప్రకాష్ తదితర గ్రామ ప్రజలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏసన్న ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

గుంతల మయంగా రోడ్డు..

- పట్టించుకోని అధికారులు - ఇబ్బందుల్లో ప్రయాణికులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల పట్టణంలోని రెండవ రైల్వే గేట్ దాటిన కొద్ది దూరంలో ప్రధాన రోడ్డుపై ఒక సంవత్సరం కాలం నుంచి పెద్ద గుంత ఏర్పడి వాహన దారులతో పాటు పాదచారులకు ఇబ్బంది కలుగుతుంది. దాదాపు ఒక సంవత్సరం కాలం నుంచి ఈ గుంత అదేవిధంగా ఉండడంతో వర్షా కాల ంతో పాటు మిగతా రోజులలో నీరు నిల్వ చేరడంతో వాహనదారులు, పాదాచారులు, కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. వర్షాకాలం వచ్చిందంటే ఆ పెద్ద గుంతలో నీళ్ల ఎక్కువగా ఉండడంతో ఎక్కడ ఎంత పెద్ద గుంత ఉందో తెలియక వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. పలు సందర్భాలలో కాలనీ వాసులు, వాహనదారులు ఆ గుంతలో పడి గాయాల పాలైన సంఘటనలు లేకపో లేదు. సంబంధిత అధికారులు స్పందించి అట్టి గుంతను పూడ్చి వాహన దారులు, పాదాచారులు, కాలనీవాసుల ఇబ్బందులు తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.